

లోక్ అదాలత్‌లో 2170 కేసులు పరిష్కారం

వైసీపీ నేత ఇంటి వద్ద మరో వైసీపీ నేత నిరసన

రేపు ఇంటికే పింఛన్లు

- జిల్లాలో 2.44 లక్షల మంది లబ్ధిదారులు
- రూ.165.13 కోట్ల నగదు పంపిణీ : కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ/రూరల్ , జూన్ 29 : జిల్లాలో జూలై 1న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం జిల్లా క లెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధిం చిన ఏర్పాట్లపై ఆదేశాలు ఇచ్చారు. ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉద యం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభించి జూలై 1నే వంద శాతం మేర పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ,వార్డ్ సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల నుంచి జూనియర్ అసి స్టెంట్ తదితర సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.జిల్లాలో 2,44,302 మంది లబ్ధిదారులకు రూ.165.13 కోట్ల నగదు పంపిణీ చేస్తామన్నారు.

పర్యాటక అభివృద్ధిపై నివేదిక ఇవ్వండి

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ నివేదిక అందజేయాలని టూరిజం అధికారులను కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శనివారం జేసీ ఎస్.తేజ్‌భరత్‌తో కలసి పర్యాటకరంగంపై సమీ క్షించారు. కడియం నర్సరీలకు ప్రత్యేక స్థానం ఉందని, పీపీపీ విధానంలో దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు.గోదావరి గట్టును ఆనుకుని బోటింగ్, క్రీడలు,ఉల్లాసం కల్పించే ఇతర ప్రాజెక్టులపై ప్రణాళిక సిద్ధం చేయాల న్నారు. పర్యాటక శాఖ ఆర్డీ వి.స్వామినాయుడు జిల్లాలోని అవకాశాలపై వివరించారు.గోదావరి బ్రిడ్జిలో 116 ఎకరాల లంక ఉందని, పురుషోత్తప ట్నం ఆవ ప్రాంతంలో 7 ఎకరాల భూమి ఉందని చెప్పారు. వాటన్నింటిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.హేవలాక్ బ్రిడ్జిపైనా సమీక్షించారు. జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో కాచిచల్లార్చిన నీటిని ఇవ్వాలి

డయేరియాపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశం



రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 : సీజ నల్ వ్యాధుల నివారణ కు సమగ్ర విధానా లు అమలు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారులను ఆదే శించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికా రులు, ఇతర అనుబంధశాఖల అధికారుల తో సమీక్షించారు. సంబంధిత సమన్వయశా ఖల అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.డయేరియా నివారణ చర్యలపై దృష్టి పెట్టాల ని స్పష్టం చేశారు. డయేరియాకు సంబంధించి ఎలాంటి లక్షణాలు గుర్తిం చినా వెంటనే అప్రమత్తం కావాలన్నారు. గ్రామాల్లో ఓహెచ్‌ఆర్ ట్యాంకుల ను క్లోరినేషన్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేసి నివే దిక అందజేయాలన్నారు. ఎవరైనా క్లోరినేషన్ చేయించకపోతే వారిపై క్ర మశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంగన్వా డీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు కాచి చల్లార్చిన తాగునీ టిని అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పద్మశ్రీ రాణి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ల క్ష్మీ సూర్యప్రభ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

రాజమహేంద్రవరం, జూన్29(ఆంధ్రజ్యోతి) : పేదల ఇళ్ల కాలనీ నిర్మా ణాలను కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం వేగవంతం చేయాలని కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. జిల్లాలోని గృహ నిర్మాణాలపై శనివారం రాత్రి ఆమె హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. హౌసింగ్ ఏఈ జి. పరశు రాం ప్రస్తుతం జిల్లాలోని గృహ నిర్మాణాల పరిస్థితిని వివరించారు జిల్లా లో మొత్తం 71,424 ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 25,228 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. బీబీఎల్ కింద 25,436, ఫ్లింత్ బీమ్ కింద 2440, బేస్‌మెంట్ స్థాయిలో 7435, లింటెల్ లెవెల్‌లో 1970, రూఫ్ లెవెల్‌లో 2030, రూఫ్‌కాస్ట్ స్థాయిలో 2959 ఉన్నాయన్నారు.ఇంకా 3926 ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టవలసి ఉందని చెప్పారు.



దిగొచ్చాయ్!

తగ్గిన కూరగాయల ధరలు

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 : కూరగాయల ధరలు దిగొస్తు న్నాయి. బెండకాయలు, దొండకాయల ధరలు భారీగా పతనమయ్యాయి. జిల్లాలోని అన్ని రైతు బజార్లలో బెండకాయలైనా, దొండకాయలైనా కిలో రూ.14లు ధర మాత్రమే ఉంది. దోసకాయలు కూడా కిలో రూ.14లకే దొ రుకుతున్నాయి. టమోటా ధర చాలా వరకూ తగ్గింది. రైతు బజారులో శనివారం కిలో టమోటా రూ.44లకు విక్రయించడం గమనార్హం. గత కొ ద్దిరోజులుగా టమోటా ధరలు అన్ని వర్గాల వినియోగదారులను భయపె ట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మూడు రోజుల కిందటే చిత్తూరు జి ల్లా నుంచి టమోటాలను తీసుకొచ్చి సబ్సిడీ ధరలపై కిలో రూ.50లు చొ ప్పున రైతు బజార్ల ద్వారా విక్రయించిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు నుంచే విచిత్రంగా టమోటా ధరలు తగ్గుతూ రావడం విశేషం. ఇక రైతుబజార్లలో ఒక్క దొమ్మేరు రకం వంకాయలు మినహా మిగిలిన వంకా యల ధరలు అందుబాటులోనే ఉన్నాయని చెప్పాలి. నలుపు బొంబులు కిలో రూ.20, సర్పవరం, గులాబీ కిలో రూ.24, తెలుపుచార కిలో రూ.26ల కు విక్రయిస్తున్నారు. దొమ్మేరు రకం కిలో రూ.42ల ధర ఉంది. పచ్చిమిర్చి కిలో రూ.36లకు తగ్గింది. బీరకాయలు పందిరి రకం కిలో రూ.38, కాకర కాయలు కిలో రూ.42 ధర ఉంది. గోరుచిక్కుళ్లు రూ.54, పొట్లకాయ ఒకటి రూ.20, చిక్కుళ్లు రూ.86, చేమదుంపలు రూ.42, క్యాప్సికం రూ.70 ధరలు మాత్రం కాస్త ఎక్కువగానే ఉన్నాయి. రైతు బజార్లలో కూరగాయల ధర లు సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు ఊరటనిస్తున్నాయి.



క్రికెట్ సందడి



టీ 20 వరల్డ్ కప్ ఫైనల్స్‌లో సౌతాఫ్రికాపై ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను రాజమండ్రి సుబ్రహ్మణ్య మైదా నంలో స్ర్కీన్‌పై తిలకించేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఏర్పాట్లు చేయించారు.

నామినేటెడ్ ఆశలు



నేతల వద్ద క్యూ

- సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్
- మాజీల ఎదురుచూపులు
- సీటు త్యాగం చేసిన వారు ప్రయత్నాలు
- మూడు పార్టీల నుంచి తీవ్ర పోటీ
- ఏడు నియోజకవర్గాల్లోనూ ఇదే తీరు
- పదవులకు ఎవరికి వారే సిఫార్సులు
- కొత్తగా వచ్చేవారికి ప్రాధాన్యమివ్వం
- కష్టపడిన వారికే పదవులన్న అధిష్ఠానం
- జిల్లాలో వందల సంఖ్యలో పోస్టులు
- పంచేసుకుంటున్న నాయకులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఐదేళ్ల జగన్ ప్రతీకారేచ్ఛకు చెట్టుకొకరు.. పుట్టకొకరుగా మారిపోయారు.. నాయకులు కనిపించడమే మానేశారు.. ఎన్నికల ముందు మాత్రం అంతా బయటకొచ్చేశారు.. కూటమి గెలుపునకు సాయశక్తులా ప్రయత్నించారు.. ప్రతి ఓటరుకు తమ మాటగా చెప్పి ఓటు సడలిపోకుం డా ప్రయత్నించారు. ప్రస్తుతం అధికారం చేపట్టడంతో నామినేటెడ్ పదవులకు క్యూకడుతున్నారు.. ఎమ్మెల్యేలుగా విజేతలైన నాయకులను మా సంగతేంటని అడుగుతున్నా రు..మరోవైపు నామినేటెడ్ పదవుల కేటాయింపునకు కస రత్తు ఆరంభించినట్టు ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఆశావహుల్లో సందడి మొద లైంది.ఈ నేపథ్యంలో ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.

పదవుల పందేరం..

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రావడం తో గత వైసీపీ పాలనలో ఇబ్బందులు పడి, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నేతలు నామినేటెడ్ పదవులకు ఎదు రుచూస్తున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు కారణంగా ఎమ్మెల్యే సీట్లు కోల్పోయిన నేతలు గతంలో అధిష్ఠానం ఇచ్చిన హామీ అమలుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా లో ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానం ఉన్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా రాజమహేంద్రవరం ఎంపీ స్థానం బీజేపీకి దక్కగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పోటీ చేసి విజయసాధించారు. ఇక అనపర్తి సీటు అనూహ్యంగా బీజేపీకి వెళ్లింది.దీంతో టీడీపీ నాయకుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ టికెట్ మీద పోటీ చేసి గెలిచారు. కానీ అక్కడ బీజేపీ టికెట్ పొందిన కృష్ణంరాజు కూడా తనకు పార్టీ నుంచి ఏదైనా గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నారు. అక్కడ జనసేన ఇన్ చార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఏదైనా పదవి కోసం ఆశిస్తు న్నారు. రాజమహేంద్రవరం సిటీ నుంచి చాలా మంది ఆశావహులు ఉన్నారు. టీడీపీ సీనియర్ నేత గన్నికృష్ణకు ఏదైనా పదవి రావొచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇక ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కూడా తన అనుచరుల్లో కొం దరికైనా ఏవైనా పదవులు రప్పించే ప్రయత్నాల్లో ఉన్నారు. జనసేన ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణకు ఏదైనా నామి నేటెడ్ పదవి వస్తుందనే ప్రచారం ఉంది. ఆయనకు మేయర్‌గా అవకాశం ఇస్తామని గతంలో నేత లు హామీ ఇచ్చినట్టు కూడా సమాచారం ఉంది. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తన అను చరులకు కొన్ని పదవులు అడిగే ప్రయత్నంలో ఉన్నారు. రాజా నగరం టికెట్ జనసేనకు ఇవ్వడం వల్ల బత్తుల బలరా మకృష్ణ ఎమ్మెల్యే అయ్యారు. అక్కడ టికెట్ త్యాగం చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణకు అప్పట్లో ఎమ్మెల్సీ ఇస్తామని స్వయంగా చంద్రబాబు చెప్పి నట్టు ప్రచారం ఉంది.నిడదవోలు సీటు మంత్రి కందుల దుర్గేష్ ఇవ్వడం వల్ల అక్కడి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు కూడా టికెట్ త్యాగం చేశారు. దీంతో ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తారనే హామీ వచ్చి నట్టు ప్రచారం ఉంది. అయితే ప్రస్తుతం ఎమ్మెల్సీలు వెం టనే వచ్చే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో రాజానగరం నుంచి బొడ్డు వెంకటరమణ,నిడదవోలు నుంచి బూరు గుపల్లి శేషారావుకు ఈలోపు ఏదైనా పదవులిస్తారా లేదా.. ఎమ్మె ల్సీల కోసం వెయింటింగ్ లిస్ట్‌లో ఉండమంటారా అనేది చర్చనీయాంశంగా ఉంది. కొవ్వూరు నుంచి మాజీ మంత్రి కెఎస్ జవహర్‌కు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి వస్తుం దనే ప్రచారం ఉంది. ఇక్కడ నుంచి ఇంకా కొంత మంది పదవులు ఆశిస్తున్నారు. గోపాలపురం నియోజక వర్గం నుంచి చాలా మంది నామినేటెడ్ పదవులు ఆశిస్తు న్నారు. జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపి రాజుకు ఏదైనా అవకాశం ఉండొచ్చనే ప్రచారం జరుగు తోంది. ప్రస్తుతం రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్ మెంట్ అథార్టీ (రుడా) పాలకవర్గం కూడా ఖాళీగా ఉంది. టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ ఏర్పాటు చేసిన రుడా ఉంటుందా రూపం మారుతుందా అనే చర్చ కూడా జరుగుతోంది. ఎందుకంటే 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినపుడు గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (గుడా) ఏర్పాటు చేసింది. దాని పరిధి కాకినాడ వరకూ ఉండేది. దానికి గన్నికృష్ణను చైర్మన్‌గా నియమించింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక గుడాను విభజించి రాజమహేంద్రవరం కేంద్రంగా రుడా, కాకినాడ కేంద్రంగా కుడా ఏర్పాటు చేశారు. రుడా ఏర్పాటు చేసినా పూర్తి స్థాయి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదు.రుడా తొలి చైర్మన్‌గా మేడపాటి షర్మిళారెడ్డి, రెండో చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు బాధ్యతలు నిర్వహించా రు. చంద్రబాబు ప్రభుత్వం రుడా పరిధిని విస్తరించి, పేరు మారుస్తారా.. లేకా యధావిధిగా కొనసాగిస్తారా అనేది తేలవలసి ఉంది. దేవస్థాన చైర్మన్లు, కమిటీలు, సత్రాలు చాలా ఉంటాయి. వీటిలో కూడా చాలా మంది కి రాజకీయ పునరావాసం కల్పిస్తారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి పదవులు ఉంటాయి. మార్కెట్ కమిటీల ద్వారా కొందరికి అవకాశం కల్పిస్తారు. కార్పొరేషన్ల ద్వారా కొందరికి అవకాశం ఉంటుంది.టీటీడీ బోర్డు మెంబర్‌గా జిల్లాలో ఒకరికైనా అవకాశం వస్తుందనే వాదన ఉంది. ఈ సారి నామినేటెడ్ పదవుల కోసం పోటీ బాగా పెరిగింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీలలో కూడా ఆశావహులు ఎక్కువగా ఉన్నారు.

వీరికే పదవులు దక్కేది..

టీడీపీని కష్టకాలంలో కూడా కాపాడుకుని, వైసీపీ వేధిం పులను కూడా లెక్క చేయకుండా పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న వారికే ఎక్కువ అవకాశాలు ఉంటాయని నాయకులు బహిరంగంగా చెబు తున్నారు. ఏగాలికా ఆగొడుగు పట్టే నేతలకు ప్రాధాన్యత ఇవ్వడం కుదరదని ఇప్పటికే ఎక్కడి కక్కడ కుండబద్దలు కొట్టారు. అధికారంలో లేనప్పుడు వైసీపీనేతలతో అంటకా గిన వారి జాతకాలు అధిష్ఠానం వద్ద ఉన్నట్టు సమాచా రం. ఇక జనసేన నుంచి కూడా ఎక్కువ మంది పదవులు ఆశిస్తున్నారు. సిటీలో కార్పొరే షన్ ఎన్నికలు జరిగితే చాలా మందికి పదవులు వస్తాయి. రూరల్‌లో చాలా పం చాయతీలకు ఎన్నికలు జరగవలసి ఉంది.వాటి విలీనం పూర్తయితే రాజమహేంద్రవరం కార్పొ రేషన్ పరిధి పెరుగుతుంది. గ్రేటర్ రాజమహేంద్రవరం అవుతుంది. దానికి తగట్టు డివిజన్ల సంఖ్య పెరిగి ఎక్కువ మందికి పదవులు వస్తాయి.ఇటీవల సొసైటీలు పాలకవ ర్గాలు ఖాళీ అయ్యాయి. కానీ అక్కడ ఎక్కువ అవినీతి జరిగిందనే కారణంతో నేతలను నామినేట్ చేయకుండా అధికారులనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించారు. కొంత కాలంలోనే నామినే టెడ్ పదవుల జాతరకు నోటిఫికేషన్ ఇస్తారు. ఇక వచ్చే రోజులన్నీ కూటమి నేతలకు పండగే.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు



కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ ప్రశాంతిని కలిసి అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు

రాజమహేంద్రవరం సిటీ/అనపర్తి, జూన్ 29 : జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని శనివారం పలువురు ఎమ్మెల్యేలు కలిసి అభినందనలు తెలిపారు.ఆమె శుక్రవారం మధ్యా హ్నం బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు రాజమహేం ద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మె ల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంక టరాజు వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి పలు అంశా లపై చర్చించారు. అభివృద్ధికి సహకరించాలని కోరారు.

అభ్యర్థుల ఖర్చులపై ఆడిట్

రాజమహేంద్రవరం సిటీ/రూరల్ జూన్ 29 : సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చులపై ఏజెంట్ల సమక్షంలో ఆడిట్ జరిగింది. కలెక్టరేట్‌లో శనివారం రాజమహేంద్రవరం పార్ల మెంట్, అనపర్తి, రాజానగరం, రాజమహేంద్రవరం సిటీ, రాజ మహేంద్రవరం రూరల్, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు చేసిన ఖర్చు లను వ్యయ పరిశీలకుల సమక్షంలో సంబంధిత వివరాలు రిజి స్టర్లు తనిఖీ చేశారు. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జూలై 4వ తేదీ నాటికి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల వ్యయ వివరాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించాల న్నారు. నియోజకవర్గాల వారీ అకౌంట్ వివ రాలు వ్యయపరిశీల కులు నితిన్ కురైన్, రోహిత్ నగర్ , జై అరవింద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేసీ తేజ్ భరత్, నోడల్ అధికారి వెంకటేశ్వర రావు, నియోజకవర్గాల వారి అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

బడి బస్ ఫిట్‌లెస్



32 నిబంధనలపై పాఠశాల యాజమాన్యాల నిర్లక్ష్యం

- తరగతులు మొదలై 15 రోజులు
- ఫిట్‌నెస్ కాని బస్సులు 51
- నెలన్నర రోజులైనా ఇంతే
- విద్యార్థుల భద్రతపై నిర్లిప్తత
- తల్లిదండ్రుల ఆందోళన
- పట్టించుకోని రవాణా శాఖ
- తనిఖీలకు దూరంగా అధికారులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

2024-25 నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడిచిపోయింది. తరగతులు ప్రారంభమైపో యాయి.రోడ్లపై బడి బస్సులు రయ్ రయ్‌మని విద్యా ర్థులతో తిరిగేస్తున్నాయి.అయితే వాటిలో ఎన్ని బస్సులు నిబంధనలను పాటిస్తున్నాయనేది మాత్రం ప్రశ్నార్థకమే. వాటి మాట అలా ఉంచితే..అసలు ఇంకా బ్రేక్ (ఫిట్ నెస్) చేయించుకోని బస్సులు ఉన్నాయనే విషయం ఆం దోళన కలిగిస్తోంది. విద్యార్థులను ఎక్కించుకొనే బస్సు లకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉండాలి. ప్రతి ఏడాదీ బస్సులకు అవసరమైన మరమ్మతులు చేయిం చుకొని ఈ సర్టిఫికెట్లు తీసుకోవాలి. రోడ్డు రవాణా అధి కారులు నిబంధనల ప్రకారం తనిఖీ చేసి ఆ ధ్రువప త్రా న్ని జారీ చేస్తారు. అది లేకుండా రోడ్డుపైకి రావడానికి వీ ల్లేదు.బడులు ప్రారంభమైనా ఇంకా ఫిట్‌నెస్ ధ్రువపత్రం చేయించుకోని బస్సులు ఉన్నాయని అధికారులు గణాం కాలు చెబుతున్నాయి.ఇక మిగతా నిబంధనల మాట ప్రశ్నగాఉంది.ఒకవైపు యాజమాన్యం నిర్లక్ష్యం.. మ రో వైపు తనిఖీ శాఖలో సిబ్బంది కొరత వెరసి పిల్లల ప్రా ణాలతోచెలగాటంఆడుతుండడంపై 'ఆంధ్రజ్యోతి' కథనం.

వెసులుబాటు కల్పించినా..

ప్రతి ఏడాదీ స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికేషన్ చేయించుకోవాలి.కానీ చాలా మంది అలసత్వం వహి స్తుండడంతో రవాణా శాఖ ఓ వెబ్‌సైటు రూపొంది ంచింది. వెబ్‌సైటులో నేరుగా పాఠశాల యజమానులు బస్సుల వివరాలు, డ్రైవర్ల వివరాలను అప్‌లోడ్ చేసు కునేలా వెసులుబాటు కల్పించారు. ఏంపీఎంవీ రూల్ 185(జీ) ప్రకారం పాఠశాలల యజమాన్యాలు 32 వరకూ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. వెబ్ సైటులో స్కూల్ వివరాలను పూర్తిగా నమోదు చేయాలి. చిరునామా,సెల్ నెంబరు, బస్సు నెంబరు, డ్రైవర్ వివ రాలు, లైసెన్సు, బ్యాడ్జి, బీమా, పన్నుల పరిస్థితి, రాకపోకల సాగించే విద్యార్థుల సంఖ్య వంటి వివరాలు పొందుపర్చాలి.బస్సులో ఉండే అటెండర్ పేరు, వయస్సు తదితర వివరాలతో పాటు వారి ఫొటో లను నెట్‌లో పెట్టాలి.. అన్ని వివరాలు నమోదు చేసిన తర్వాత వచ్చే ధ్రువపత్రాన్ని ప్రింట్ తీసుకొని స్థానిక రవా ణా అధికారి వద్దకు వాహనంతో వెళితే నిబంధనల ప్రకా రంతనిఖీలు నిర్వహించి బ్రేక్ నిమిత్తం చలానా కట్టిస్తారు.

జిల్లాలో 945 బస్‌లు

స్కూల్ బస్సులో పిల్లలు ప్రయాణిస్తారు. అందువల్ల నిబంధనలన్నీ కచ్చితంగా పాటించి తీరాల్సిందే. ఆ బాధ్యత రవాణా శాఖ అధికారులపై ఉంటుంది. అయితే సిబ్బంది కొరత తదితర కారణాల వల్ల బడి బస్సుల నిబంధనలపై సరైన నిఘా లేదని తెలుస్తోంది. చాలా పాఠశాలలకు ఎక్కువ సంఖ్యలో బస్సులు ఉంటాయి. కొందరు ఒకటి రెండు బస్సులకు ఫిట్‌నెస్ తీసుకుని మిగతా వాటిని కూడా తిప్పేయడంపై తనిఖీలు నిర్వ హించాలి. రెండు, మూడు నెలలకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి బస్సు, డ్రైవరు పరిస్థితి చెక్ చేస్తూ ఉంటే మానవ తప్పి దం వల్ల జరిగే ప్రమాదాలను తప్పించవచ్చు. నిబం ధనలు పాటించక పోతే ఒత్తిళ్లకు లొంగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.ఇవన్నీ జరుగుతున్నాయా అనే అంశంలో సందిగ్ధం నెలకొంది. జిల్లాలో 945 స్కూల్ బస్సులు ఉన్నట్టు రవాణా శాఖ లెక్కలు చెబుతున్నాయి. అయితే స్కూల్ తెరిచి 15 రోజులు దాటినా ఇప్పటి వరకూ 894 బస్సులకు ఫిట్‌నెస్ చేశామని, 51 బస్సులకు ఇంకా చేయాల్సి ఉందని అధికా రులు సెలవిస్తున్నారు. ఈ బస్సుల్లో 15 ఏళ్లు దాటినవి ఉండొచ్చని అంటు న్నారు.అయితే వాటిపై సరైన సమా చారం స్థానిక అధికారుల వద్ద లేదు. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ని మే నెల 16 నుంచి మొదలు పెట్టారు. నెలన్నర రోజులైనా ఇంకా ఫిట్‌నెస్ చేయించుకోని బస్సులు ఏమైనా ఉన్నాయా? అనే వివరాలు లేవు. దీంతో ఏ బస్సులు బ్రేక్ చేయించుకోకుండా పిల్లలను ఎక్కించుకొని తిరిగేస్తున్నా యనే ఆందోళన వ్యక్తమవుతోంది. పైగా బస్సులను నిబంధనల ప్రకారం పూర్తిగా తనిఖీ చేసి సర్టిఫికెట్ ఇచ్చారా? లేదా తూతూ మంత్రంగా మమ అనిపించారా అనే అనుమానాలున్నాయి. కొన్ని యాజమాన్యాలు బస్సు లకు రంగులు వేసేసి పైపై మెరుగులు దిద్ది దళారుల ద్వారా 'పని' కానిచ్చేసుకుంటున్నాయనే వాదన వాటికి బలాన్ని చేకూరుస్తోంది. బడి బస్సుల డ్రైవర్లకు పోలీ సులు డ్రంకెన్ డ్రైవ్ కూడా నిర్వహించడకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

చిరుధాన్యాల ఉత్పత్తులతో రైతులకు ఆర్థిక పరిపుష్టి

ఏరువాక జిల్లా కోఆర్డినేటర్ నరసింహారావు

రాజానగరం, జూన్ 29 : రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాల సాగుతో రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని ఏరువాక కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో కలవచర్లలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం సజ్జతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిరుధాన్యాల అంతర్జాతీయ సంవత్సరంగా 2013ను ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో చిరు ధాన్యాల సాగు చేపట్టబడిందన్నారు. చిరుధాన్యాలతో జంతికలు, టిఫిన్లు, పాయసం, స్వీట్లు తయారు చేయ వచ్చన్నారు. కెవికె హెడ్ వీఎస్‌జీఆర్ నాయుడు మాట్లాడుతూ గతేడాది 1500 హెక్టార్లలో చిరుధాన్యాల ఉత్పత్తి చేశారని, మార్కెటింగ్ అవకాశం ఉందన్నారు. ఉండి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డెబోరా మెస్సీయానా మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల ఆరోగ్యం కలుగుతుం దని, ప్రొటీన్లు, పీచు పదార్థం, విటమిన్లు, పుష్కలంగా ఉంటాయని,వాటితో రకరకాల ఉత్పత్తులు చేయవచ్చ న్నారు. చిరు ధాన్యాల వల్ల తయారయ్యే ఉత్పత్తులకు సూపర్ మార్కెట్లలో మంచి గిరాకీ ఉందని ఆత్మ పీడీ జ్యోతిర్మయి అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్సీ ఏడీఏ జయరామలక్ష్మి, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్ర వేత్తలుపి.అమ్మాజీ,ఎస్.హైమజ్యోతి, అభ్యుదయ రైతులు ప్రసాదరెడ్డి,వెంకటేశ్వరరావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ భరత్ ప్రచార వాహనం దహనం

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీ భరత్‌రామ్ ప్రచార వాహనం దహనమైంది. దీనిపై రకరకాల వదంతులు వినిపిస్తు న్నాయి.సోషల్ మీడియా వేదికగా వైసీపీ నాయకులు పలు కామెంట్లు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి వేళ వాహన దహన మైనట్టు చెబుతున్నారు. ఆ ప్రదేశాన్ని పోలీస్ క్లూస్ టీం క్షుణ్ణంగా పరిశీలించింది. అయితే ఎటువంటి ఆనవాళ్లు లభించలేదని సమాచారం. ఫిర్యాదు అందితే కేసు నమోదు చేస్తామని పోలీసులు చెబుతున్నారు.ఈ సంఘటనపై పోలీసులకు శనివారం రాత్రి వరకూ ఎలా ంటి ఫిర్యాదూ అందలేదు. వాహనం దహనం కావ డంపై మాజీ ఎంపీ భరత్‌రామ్, మరికొందరు వైసీపీ నాయకులు నిరసన తెలిపారు.తన కార్యాలయంలో భరత్‌రామ్ యధావిధిగా సీఎం చంద్రబాబుపై సవాళ్లు విసిరారు.పోలవరంపై డిబేట్‌కి తాను సిద్ధమ న్నారు.

జగన్ కళ్లల్లో ఆనందం కోసం..

నిర్వాసితులను ముంచేశారు..!

పునరావాసం ఇవ్వకుండా నిర్వాసితులను తరిమేసిన వైనం

జగన్‌తో శభాష్ అనిపించుకోవడమే లక్ష్యంగా ఆ అధికారి పని

నేటికీ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ కార్యాలయంలో ఆయనదే పెత్తనం

(రంపచోడవరం): కేవలం జగన్ కళ్లలో ఆనందం కోసం పని చేసిన అధికారులలో ఆయన ఒకరు. జగన్ వద్ద తన ఉనికి కోసం పోలవరం ప్రాజెక్టు పునరావాస వ్యవస్థను వినియోగించుకుని ఏకంగా జగన్ మన్ననలు పొంది నిర్వాసితులను ముంచేసిన వైనమిది. సదరు అధికారిని పిఠాపురం రిటర్నింగ్ అధికారిగా నియమిస్తే ఈయన పనితనాన్ని ముందే గుర్తించిన జనసేన నాయకులు చేసిన ఫిర్యాదుతో ఎన్నికల సంఘం ఆయన్ను వేరే జిల్లాకు పంపేసిన ఉదంతం తెలిసిందే! సదరు అధికారి పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన ప్రజల త్యాగాన్ని, పునరావాసాన్ని విస్మరించి, పరిహారం ఇవ్వకుండానే భూములను లాగేసుకుని, గ్రామాలను ఖాళీ చేయించడాన్నే ప్రగతిగా చాటుకుని నిర్వాసితుల ఆవేదనకు కారణమయ్యారు. పోలవరం ప్రధాన కాలువల పనులను మాత్రమే చేయగలిగిన కాంగ్రెస్ ప్రభుత్వం తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం సహకారంతో జాతీయ ప్రాజెక్టుగా పోలవరం పనులను పరుగులు పెట్టించి 2019 ఎన్నికలు వచ్చేనాటికి 67 శాతం ప్రగతి సాధించిన సంగతి తెలిసిందే! అంతవరకూ పోలవరంపై పలు విమర్శలు చేసిన వైసీపీ, జగన్‌ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక కేవలం రివర్స్ టెండరింగ్ తప్ప పురోగతిని గాలికి వదిలేసి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క అడుగు ముందుకు వేయలేకపోయారు. చంద్రబాబు ప్రభుత్వం సాధించిన ప్రగతిని మించి ప్రగతిని సాధించలేకపోయారు. రాజ్యసభకు 2019 నాటికి ఇచ్చిన సమాచారం ప్రకారం అప్పటికి ప్రాజెక్టు ప్రగతి 67.09 శాతం కాగా తాజాగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ డ్యాష్‌బోర్డు సమాచారం ప్రకారం నేడు అది 73.59 శాతంగా ఉంది. అంటే ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం కేవలం 6.5 శాతం ప్రగతినే సాధించింది. నిర్వాసితుల పునరావాసాన్ని చూస్తే 56,495 నిర్వాసిత కుటుంబాలకు గానూ 12,797 నిర్వాసిత కుటుంబాలకు మాత్రమే పునరావాసాన్ని అమలు చేశారు. 371 ఆవాసాలకు గానూ 100 లోపు ఆవాసాలను మాత్రమే తరలించగలిగారు. అదీ కూడా పునరావాసాన్ని పూర్తి చేయకుండా తరలించినవే అధికం. నిర్మించాల్సిన 193 పునరావాస కాలనీలలో కనీసం సగం కాలనీలను కూడా పూర్తి చేయలేదు. మొత్తంగా చూస్తే ప్రాజెక్టులో అన్ని అంశాలను కలిపిన ప్రగతి 50 శాతాన్ని కూడా దాటలేదని పోలవరం ప్రాజెక్టు అథారిటీ తన వెబ్‌సైట్లోనే తేల్చి చెప్పింది. 2019లో వైసీపీ పాలనా పగ్గాలు చేపట్టాక పునరావాసం ఇవ్వకుండానే 59 ఆవాసాలను ఖాళీ చేయించేశారు. 2019 ఎన్నికలకు ముందు పునరావాస ప్యాకేజీని పెంచుతామని, గతంలో తక్కువ పరిహారం పొందిన నిర్వాసితులకు పరిహారాన్ని పెంచుతామని ఇచ్చిన హామీలు ఐదేళ్లు గడిచినా అమలు చేయని దుస్థితి. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులకు పునరావాసం కల్పించకుండా వారి గ్రామాలను ముంచేయడం సరికాదని చంద్రబాబు ప్రభుత్వం భావించి పునరావాసానికే ప్రాధాన్యమిచ్చారు. నిర్మాణ పనులతో పాటు పునరావాస చర్యలనూ ఆయన సమీక్షించేవారు. నిర్వాసితులను దృష్టిలో ఉంచుకుని కాఫర్‌డ్యామ్ పక్క నుంచి గోదావరి జలాలు వెళ్లడానికి ఏ ఆటంకం లేకుండా చంద్రబాబు చూస్తే జగన్ మాత్రం నిర్వాసితులను ముంచే దిశగా కాఫర్‌డ్యామ్‌ను పూర్తి చేసి, దాని ఎత్తును పెంచేసి నిర్వాసితులకు పొమ్మనకుండానే పొగపెట్టారు. ఫలితంగా పరిహారం, పునరావాసం లేకుండానే నిర్వాసితులు గ్రామాలను వదిలి వెళ్లారు. ఇదిలా ఉండగా గత నాలుగేళ్లుగా విలీన మండలాలు ప్రతి ఏటా ఊహించని వరదను ఎదుర్కొన్నాయి.

ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం

పునరావాసాన్ని అమలు చేయాల్సిన అధికారులు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యాన్ని కనబర్చి ఎటువంటి వ్యయం లేకుండా నిర్వాసితులను ఖాళీ చేయించామన్న ప్రగతిని చాటుకుని ఇంతకు ముందు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా పనిచేసిన వివాదాస్పద అధికారి ఒకరు జగన్‌తో శభాష్ అనిపించుకున్నారు. ఈ ట్రాక్ రికార్డుతో పిఠాపురం రిటర్నింగ్ అధికారిగా నియమించబడిన సదరు అధికారిని జనసేన ఫిర్యాదుతో ఎన్నికల సంఘం వేరే జిల్లాకు పంపేసిన సంగతి తెలిసిందే! ఆయన హయాంలోనే ఆయనకు అనుబంధంగా నడిచే భూసేకరణ తదితర అంశాలలో అనేక అక్రమాలు కూడా చోటు చేసుకోగా ఏకంగా స్పెషల్ కలెక్టర్‌తో సహా పలువురు అధికారులు, దళారులు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. అప్పటికే జగన్‌తో భుజం తట్టించుకుని శభాష్ అనిపించుకున్న సదరు అధికారి నిర్వాసితులకు భూమికి బదులుగా భూమిని ఇచ్చేందుకు సిద్ధమైన రైతులపైనే కేసులు పెట్టి పరిహారం సొమ్మును ఎగ్గొట్టి మరోసారి మన్ననలను పొందాలని చూశారు. కాగా వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించి రక్షణ పొందారు. బదిలీపై వెళ్లిపోయినా ఆయన ప్రభావమే ఇంకా ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ కార్యాలయంపై ఉందనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఓ నిర్వాసితుడు ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం కూడా ఈ కార్యాలయానికి సంబంధించిందే! గతంలో తెలుగుదేశానికి చెందిన ఎమ్మెల్యేను నేల మీద కూర్చొబెట్టి అహం ప్రదర్శించిన చరిత్ర కూడా ఈ అధికారిదే కావడం గమనార్హం.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

బిక్కవోలు, జూన్ 29: బిక్కవోలులో విద్యుదాఘాతంతో ఊలపల్లి గ్రామానికి చెందిన గొర్త చిన్న (40) అనే హెల్పర్ మృతి చెందాడు. చిన్న గ్రామంలో ఎలక్ట్రికల్ గూడ్స్ షాపు నడుపుకుంటూ లైన్‌మెన్ వద్ద హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. బిక్కవోలులో విద్యుత్ వైర్ల మరమ్మత్తులు చేయడంతో లైన్‌మన్ కూడా పనులు చేయడానికి వచ్చి శనివారం ఉదయం బిక్కవోలు కాటన్‌బొమ్మ సెంటర్‌లో 11కెవి విద్యుత్ వైర్ల రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు వైర్లకు విద్యుత్ ప్రవహించి షాక్‌కు గురై అక్కడికక్కడే చిన్న మృతి చెందాడు. చిన్న మృతదేహాన్ని ఏఈ కె.బుజ్జిదొర తోటి సిబ్బందితో కిందికి దించారు. ఊలపల్లికి చెందిన బిక్కవోలు పీహెచ్‌సీ మాజీ చైర్మన్ తొండాపు సురేష్‌కుమార్‌రెడ్డి వచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరడంతో అనపర్తి ఏడీఏ నిరంజన్ డిపార్టుమెంట్ తరపున రూ.5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. చిన్న భార్య సత్యకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ పి.బుజ్జిబాబు తెలిపారు.

రూ.10కే అమ్మ భోజనం

రాజానగరం, జూన్ 29: జూలై 1 నుంచి రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ జనరల్ ఆసుపత్రిలో రూ.10లకే అమ్మ భోజనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జీఎస్ఎల్ వైద్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు తెలిపారు. జీఎస్ఎల్ మెడికల్ కళాశాల 20వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని జూలై 1న కృష్ణాజిల్లా వాస్తవ్యుడు, న్యూయార్క్ నివాసి సుప్రసిద్ధ రేడియేషన్ ఆంకాలజిస్టు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అమ్మ భోజనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. రూ.10లకే భోజనం రాదని అయితే మిగిలిన డబ్బును జీఎస్ఎల్ గ్రూపు సంస్థలు సబ్సిడీగా సమకూరుస్తాయన్నారు. డాక్టర్ గన్ని సుబ్బలక్ష్మి పేరుతో డాక్టర్ డే రోజైన జూలై 1న రెండు దశాబ్దాల కిందట జీఎస్ఎల్ మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి ఆవిర్భవించిందన్నారు. రోగులకు అందిస్తున్న ఫ్రీ ట్రీట్మెంట్లు, ఫ్రీ ప్రొసీజర్లు, ఫ్రీ సర్జరీల సేవలను మరో నెల రోజులు పాటు పొడిగిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

'కగార్ వ్యతిరేక దినం పాటించాలి'

ఎటపాక, జూన్ 29: జూలై 1న ప్రపంచ కగార్ వ్యతిరేక దినంగా పాటించాలని కోరుతూ మావోయిస్టు భద్రాద్రి కొత్తగూడెం- అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బీకే-ఏఎస్ఆర్) మావోయిస్టు ఆజాద్ పేరుతో సామాజిక మాధ్యమాల్లో శనివారం ఓ ప్రకటన విడుదలైంది. భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ పిలుపు మేరకు కగార్ వ్యతిరేక దినం పాటిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. ఇటీవల 2024, జనవరి నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజాయుద్ధాన్ని తుదకంటూ నిర్మూలించడానికి భారత కేంద్ర, రాష్ట్రాల దోపిడీ పాలక వర్గాలు ఒక నూతన ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ ఆపరేషన్ సైనిక క్యాంపెయిన్ లో ఇప్పటివరకు 125 మందికి పైగా విప్లవప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకత్వ పీఎల్‌జీఏ యోధులను హత్య చేసినట్లు తెలిపారు. దేశ ప్రజలపై కగార్ దాడులు ఆపాలని ప్రపంచ దేశాలు డిమాండ్ చేస్తున్నాయని తెలిపారు. కగార్ వ్యతిరేక దినం రోజున డివిజన్ వ్యాప్తంగా ఉన్న పలు విప్లవ సంస్థల శక్తులు, ప్రజాస్వామిక వాదులు, పాత్రికేయులు, రచయితలు, కళాకారులు, ఆదివాసీ సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు వివిధ రూపాల్లో కగార్ సైనిక దాడులను ఖండించాలని లేఖలో పిలుపునిచ్చారు.

రేపు డిప్యూటీ సీఎం పవన్ రాక

మూడు రోజులు పాటు పర్యటన

1న పింఛన్ల పంపిణీ

2న కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష

3న పిఠాపురంలో వారాహి సభ

ఏర్పాట్లపై అధికారుల పరిశీలన



ఏర్పాట్లపై చర్చిస్తున్న నాయకులు, అధికారులు

పిఠాపురం/గొల్లప్రోలు, జూన్ 29: జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటన అధికారికంగా ఖరారయింది. పిఠాపురం ఎమ్మెల్యేగా ఎన్నికయిన అనంతరం తొలిసారి పిఠాపురం నియోజకవర్గానికి, కాకినాడ జిల్లా పర్యటనకు వస్తున్న జనసేనానికి ఘనస్వాగతం పలికేందుకు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తుండగా, పాల్గొనే కార్యక్రమాల ఏర్పాట్లు చేయడంలో అధికారులు నిమగ్నమయ్యారు. జూలై 1వ తేదీన హైదరాబాద్ నుంచి విమానంలో రాజమహేంద్రవరానికి వచ్చే పవన్‌కల్యాణ్ అక్కడ నుంచి రోడ్డు మార్గాన గొల్లప్రోలు పట్టణంలోని సత్యకృష్ణ కల్యాణ మండపానికి చేరుకుంటారు. అక్కడ జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం చేబ్రోలులోని నివాసానికి చేరుకుంటారు. భోజన విరామం అనంతరం పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలతో జరిగే సమావేశంలో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేస్తారు. 2వ తేదీ ఉదయం చేబ్రోలు నివాసం నుంచి బయలుదేరి కాకినాడ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకూ పంచాయతీరాజ్‌శాఖ, 11.30 నుంచి 12.30 వరకూ ఇరిగేషన్ శాఖ, 1.30 గంటల వరకూ అటవీ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. అనంతరం రోడ్డు కనెక్టవిటీ, రహదారుల పరిస్థితిపై అధికారులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. సమావేశం అనంతరం చేబ్రోలు నివాసానికి చేరుకుంటారు. అక్కడ జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమావేశమవుతారు. 3వ తేదీన చేబ్రోలు నివాసం నుంచి కొత్తపల్లి మండలం ఉప్పాడ చేరుకుని అక్కడ సముద్రపు కోత ప్రాంతాలను పరిశీలిస్తారు. తిరిగి నివాసానికి చేరుకుని పిఠాపురం నియోజకవర్గ అధికారులతో పరిచయ కార్యక్రమం, అనంతరం టీడీపీ, బీజేపీ ముఖ్యనేతల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 4గంటలకు పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్‌లో జరిగే వారాహి సభలో పవన్‌కల్యాణ్ పాల్గొని తనను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తారు.

ఏర్పాట్లపై పరిశీలన

గొల్లప్రోలులోని సత్యకృష్ణ కల్యాణ మండపంలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులు పరిశీలన జరిపారు. అక్కడ చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు తదితర అంశాలపై సమీక్షించారు. పరిశీలనలో జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డీవో కిశోర్, డీఎస్పీ హనుమంతరావు, డీఆర్డీఏ పీడీ శ్రీరమణి, డీఎల్‌డీవో నారాయణమూర్తి, సీఐ శ్రీనివాస్, తహసీల్దారు ఉదయభాస్కర్, ఎస్ఐ జాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకరణాల వినియోగంలో జాగ్రత్తలు అవసరం



అవగాహన కల్పిస్తున్న సౌజన్య

బిక్కవోలు, జూన్ 29: విద్యుత్ ఉపకరణాల వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలు నివారించగలమని రాజమహేంద్రవరం ఉప విద్యుత్ తనిఖీ అధికారి బి.సౌజన్య సూచించారు. బలభద్రపురం గ్రాసిం ఇండస్ట్రీస్‌లో శనివారం ఆమె పారిశ్రామిక విద్యుత్ ప్రమాణాల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 26 నుంచి జూలై 2వరకూ విద్యుత్ భద్రతను స్వీకరించి జీవితాలను రక్షించండి అనే నినాదంతో జాతీయ విద్యుత్ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిశ్రమల్లో వివిధ సందర్భాలలో సంభవించే పలు ప్రమాదాలు వివరిస్తూ అవి జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కార్మికులకు వివరించారు. ఈ అవగాహనా సదస్సులను పరిశ్రమలు, పాఠశాలలు, ఆసుపత్రులు, సినిమాహాళ్లు, షాపింగ్ మాల్స్‌లలో నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రాసిం సిబ్బంది పాల్గొన్నారు.

ఆరు నెలలు పాటు జిల్లా బహిష్కరణ

కాకినాడ క్రైం, జూన్ 29: కాకినాడ సూర్యనారాయణపురానికి చెందిన నేరస్తుడు గురజాపు దుర్గాప్రసాద్(మొప్పలోడు)ను కాకినాడ జిల్లా నుంచి ఆరు నెలలపాటు బహిష్కరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేసినట్లు కాకినాడ త్రీటౌన్ ఎస్‌హెచ్‌వో ఎ.కృష్ణభగవాన్ తెలిపారు. కాకినాడ క్రైం పోలీస్‌స్టేషన్ పరిధిలో దుర్గాప్రసాద్‌పై పలు కేసులు ఉండగా అతడిని అరెస్ట్ చేశామన్నారు. అతడు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, గుండాయిజం, టెర్రర్‌గా ప్రవర్తిస్తూ అవమానిస్తున్నాడని ఫిర్యాదులు వచ్చాయన్నారు. నిందితుడిపై 2023, మే 12న సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేశామన్నారు. కాకినాడ త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 6 కేసులు ఉన్నాయని, 2014, 2017, 2019ల్లో మంచిగా ఉండేందుకు బౌండ్ ఓవర్ కేసులు పెట్టినా, ప్రజాశాంతికి భంగం కలిగిస్తుండడంతో అతడి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో అతడ్ని కాకినాడ జిల్లానుంచి బహిష్కరణ కోసం జిల్లా కలెక్టర్‌కు సిఫారసు చేయగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా నుంచి 6 నెలల పాటు బహిష్కరిస్తూ ఉత్తర్వులు వచ్చాయన్నారు. తక్షణమే కాకినాడ జిల్లా విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు వెళ్లాలని నేరస్తుడు గురజాపు దుర్గాప్రసాద్‌కు ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను ధిక్కరించి జిల్లాలో ఎక్కడైనా సంచరిస్తున్నట్లు సమాచారం అందితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గూగుల్‌లో రూ.67 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం



విద్యార్థికి వీసీ అభినందనలు

జేఎన్టీయూకే, జూన్ 29: కాకినాడ జేఎన్టీయూకేలోని యూసీఈకే లో సీఎస్ఈ విభాగంలో ఎంటెక్ ఆఖరి సంవత్సరం చదువుతున్న దొండపాటి హేమంత్‌కుమార్ గూగుల్‌లో సెక్యూరిటీ ఎనలిస్ట్‌గా కొలువు సాధించినట్లు యూసీఈకే ప్రిన్సిపాల్ ఎంహెచ్ఎం కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉపకులపతి, ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు అత్యధిక ప్యాకేజీ వార్షిక వేతనం రూ.67 లక్షలతో కొలువు సాధించిన హేమంత్‌కుమార్‌ను శనివారం అభినందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బహుళజాతి సంస్థలతో యూసీఈకే కళాశాల ఒప్పందాలు చేసుకోవడం ద్వారా సాఫ్ట్‌వేర్ కంపెనీలు అమలు చేస్తున్న అంశాలు, విధి విధానాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ద్వారా మంచి ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్నారన్నారు. గూగుల్ కంపెనీకి సెక్యూరిటీ ఎనలిస్ట్‌గా ఎంపికైన హేమంత్‌కుమార్ స్వస్థలం కాకినాడ కాగా అతడి తండ్రి రాజారావు యూపీహెచ్‌సీలో డీఏవోగాను, తల్లి సూర్యకుమారి విశాఖపట్నం ఆర్టీసీలో ఆరోగ్య విద్యలో ఎక్స్‌టెన్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. యూసీఈకే ప్లేస్‌మెంట్ అధికారిణి డాక్టర్ అరవ కరుణ, సీఎస్ఈ విభాగాధిపతి ఓ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్యాటకులు జాగ్రత్తలు వహించాలి

రంపచోడవరం, జూన్29: రంపచోడవరం మండలం భద్రాచలం హైవేను ఆనుకుని ఉన్న సీతపల్లి వాగు విహార కేంద్రానికి వచ్చే పర్యాటకులు వాగులోకి దిగరాదని, వాగు ప్రమాదభరితంగా ఉందని రంపచోడవరం పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. రంపచోడవరం ఎస్ఐ మోహన్‌కుమార్ ఈ మేరకు మీడియా ద్వారా పర్యాటకులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం కావడంతో పర్యాటకులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

వైసీపీ నేత ఇంటి వద్ద మరో వైసీపీ నేత నిరసన

గత ప్రభుత్వంలో బెదిరించి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై తప్పుడు కేసులు పెట్టించారని ఆరోపణ

అనపర్తి, జూన్ 29 : అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో వైసీపీ నాయకుడు పడాల హరి సాయికృష్ణారెడ్డి తనకు అన్యాయం చేశాడని ఆర్థిక లావాదేవీలను అడ్డుపెట్టుకుని అప్పటి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై అసత్య అవినీతి ఆరోపణలు చేయించారంటూ అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ పడాల శ్రీనివాసరెడ్డి హరి సాయికృష్ణారెడ్డి ఇంటి వద్ద టెంటు వేసుకుని నిరసనకు దిగారు. ఇది తెలుసుకున్న పలువురు వలంటీర్లు కూడా తమతో కూడా నల్లమిల్లిపై అనేక పోస్టింగులు పెట్టాలంటూ బెదిరించారంటూ సాయి ఇంటి వద్ద పడాలతో బాటు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ పడాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంతో తాను అనేక కాంట్రాక్టు వర్కులు చేశానని బిల్లులు రావాల్సి ఉండగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తన వద్ద లంచం తీసుకున్నారంటూ వీడియో మాట్లాడాలని సాయి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి ఒత్తిడి తీసుకురావడంతో ఆయన తన వద్ద రూ.18 లక్షలు లంచం తీసుకున్నారంటూ తప్పుడు వీడియో విడుదల చేశానని అన్నారు. అయితే తన బిల్లులు చెల్లించకుండా అడ్డుకున్న సాయి తనతో ఖాళీ నోట్లు, చెక్కులపై సంతకాలు తీసుకున్నారని అవి వారి వద్ద ఉంచుకున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో నల్లమిల్లి విజయం సాధించడంతో తాను నల్లమిల్లిని కలిసి క్షమించమని కోరానని ఇక్కడ చూస్తే సాయి తన గోడు వినకుండా తప్పించుకు తిరుగుతున్నాడని చేసేది లేక సాయి ఇంటి వద్ద టెంటు వేసుకుని దీక్ష చేపట్టానని చెప్పారు. తనకు రావలసిన సొమ్ములు ఇచ్చే వరకు నిరసన కొనసాగిస్తానని అన్నారు. పడాల చేపట్టిన నిరసన విషయం తెలుసుకున్న పలువురు వలంటీర్లు అక్కడకు చేరుకుని వారు కూడా నిరసనలో పాల్గొన్నారు. పడాల సాయి, మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి సతీమణి ఆదిలక్ష్మి కలిసి తమతో నల్లమిల్లిపై తప్పుడు పోస్టింగులు పెట్టించే వారని లేకుంటే ఉద్యోగాలు ఉండవంటూ బెదిరించే వారని చెప్పారు. ఈ విషయంపై పడాల సాయి, సత్తి ఆదిలక్ష్మిలపై చర్యలు చేపట్టాలని అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మాజీ వలంటీర్ కడియాల రేవతి తెలిపారు.

లోక్ అదాలత్‌లో 2170 కేసుల పరిష్కారం



కక్షిదారుకు అవార్డు అందజేత

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్ ద్వారా శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 2170 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి ఆర్.శివకుమార్ తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ప్రతి మూడు నెలలకోసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు చెప్పారు. రాజీమార్గం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలనే లక్ష్యంతో ఉమ్మడి తూర్పు పరిధిలోని నాలుగు రెవెన్యూ జిల్లాల్లోని కోర్టుల్లో 45 బెంచ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. మోటారు వాహనాల ప్రమాదాల్లో పరిహారం చెల్లింపులో జరుగుతున్న జాప్యం నివారించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. పరిష్కారమైన కేసులకు సంబంధించి అవార్డు(తీర్పు)లు అందజేసినట్లు చెప్పారు. శనివారం పరిష్కరించిన కేసుల్లో క్రిమినల్ 1516, సివిల్ 504, ప్రీలిటిగేషన్ 150 ఉన్నాయన్నారు. జాతీయ, ప్రత్యేక లోక్ అదాలత్‌ల ద్వారా కక్షిదారులకు త్వరితగతిన న్యాయం పొందే వీలు కలుగుతోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాశ్ బాబు పేర్కొన్నారు. 5వ అదనపు జిల్లా జడ్జి డి.విజయ్ గౌతమ్, 8వ అదనపు జిల్లా జడ్జి వై.జెన్నయ్య నాయుడు, 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.మాధురి, ఎస్సీఈ అండ్ ఏసీబీ కోర్టు స్పెషల్ జడ్జి పీవీఎస్ సూర్యనారాయణమూర్తి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.వీరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న ఆలయం కిటకిట





వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు

ఆత్రేయపురం, జూన్ 29: కోనసీమ తిరుమల వాడపల్లి పుణ్యక్షేత్రం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం వేలాది మంది భక్తజనంతో సందడిగా మారింది. గోవింద నామస్మరణలతో మార్మోగింది. శనివారం వేకువజామునే స్వామివారికి సుప్రభాత సేవ, ఐశ్వర్యలక్ష్మీ హోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించి స్వర్ణ శోభితుడైన శ్రీవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు స్వామివారి తిరు వీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించుకుని భారీ క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. తలనీలాలు, కానుకలు, తులాభారాలు సమర్పించుకుని స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం అందుకున్నారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు సతీమణి విజయలక్ష్మి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిశోర్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి చిత్రపటాలు అందజేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు, ఉన్నతాధికారులు స్వామివారిని దర్శించారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒకరోజు ఆదాయం రూ.36.26లక్షలు లభించినట్లు ఉపకమిషనర్ తెలిపారు. వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి.

కొత్త చట్టాలపై అవగాహన ఉండాలి

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియంలపై పోలీసు అధికారులు అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. జూలై 1 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో పోలీసు అధికారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కొత్త చట్టాలను ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. భారతీయ న్యాయ సంహితపై మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టు అడిషనల్ పీపీ(గ్రేడ్-1) జీఎస్‌వీ ప్రసాదరావు, భారతీయ నాగరిక సురక్షా సంహితపై కాకినాడ సబ్ కోర్టు అడిషనల్ పీపీ కె.రాధాకృష్ణ రాజు, భారతీయ సాక్ష్య అధినియంపై మాజీ సీబ్ల్యూసీ చైర్మన్ బి.పద్మావతి అవగాహన కల్పిస్తారన్నారు. అధికారులు, సిబ్బంది సుమారు 300 మంది పాల్గొన్నారు.

ఏఐలో తిరుగులేని శక్తిగా భారత్

ఐటీ నిపుణుడు జక్కంపూడి ఆదిశేషయ్యచౌదరి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

గండేపల్లి, జూన్ 29: ఏఐలో తిరుగులేని శక్తిగా భారత్ ఎదుగుతోందని ప్రముఖ ఐటీ నిపుణుడు జక్కంపూడి ఆదిశేషయ్యచౌదరి అన్నారు. గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం 'ఆదిత్య ది ఏఐ కింగ్'లో జక్కంపూడి ఆదిశేషయ్యచౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్య ఇండియా స్టార్టప్ ఫౌండేషన్‌ను ఆదిత్య సహకారంతో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆదిత్య ప్రొ చాన్సలర్ డాక్టర్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఫౌండేషన్‌కు ఆదిత్య యూనివర్సిటీ రూ.కోటి రూపాయలు ఫండ్‌ను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. శేషయ్య చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం తరపున మరో కోటి రూపాయలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమతమ ఆలోచనలకు పదునుపెట్టి సరికొత్త స్టార్టప్‌లతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విదేశాల్లో ఉద్యోగం పొందిన వారు లాంగ్వేజ్ పరంగా ఇబ్బందులు ఎదుర్కోవడం చూసి ఈ సంవత్సరం నుంచి తమ యూనివర్సిటీలో హిందీ, ఇంగ్లీష్‌తో పాటు జపనీస్ లాంగ్వేజ్‌లో కూడా శిక్షణ ఇస్తున్నట్లు సతీష్‌రెడ్డి తెలిపారు. ప్రత్యేకించి 250మంది విద్యార్థులకు జపనీస్ లాంగ్వేజ్‌లో శిక్షణిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆదిత్య అధినేత డాక్టర్ ఎన్.శేషారెడ్డి, ఫౌండింగ్ పార్టనర్ 108 కాపిటల్, హైదరాబాద్ ఏంజిల్స్ సీఈవో, పీఎస్ శ్రీకాంత్, ఆదిత్య డిప్యూటీ ప్రొ చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, సీఎస్ఈ డేటా సైన్స్ విభాగాధిపతి వరుణ్‌రావ్, ఏఐ విభాగాధిపతి సిద్ధార్థరెడ్డి పాల్గొన్నారు.

రిజర్వాయర్‌లో పడి వ్యక్తి మృతి





కొత్తపల్లి, జూన్ 29: రక్షిత మంచినీటి పథక ట్యాంకులను శుభ్రం చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువు గట్టుపై కాలు జారి రిజర్వాయర్లో పడి వ్యక్తి మృతి చెందాడు. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం వాకతిప్పలో ఈ సంఘటన శనివారం జరిగింది. వాకతిప్ప గ్రామంలోని సూరప్ప చెరువులో నాగులాపల్లి ఏరియా సమగ్ర గ్రామీణరక్షిత మంచినీటి పథకంలో నీటిని శుభ్రం చేసే ట్యాంక్‌లో క్లీనింగ్ చేయడానికి వలసపాకలకు చెందిన తంగెళ్ల అప్పన్న(25)తో పాటు 8 మంది వచ్చారు. భోజన విరామ సమయంలో తంగెళ్ల అప్పన్నతో పాటు అతడి స్నేహితుడు సాంబ కలిసి రిజర్వాయర్ చెరువు గట్టుపై నుంచి వస్తుండగా కాలు జారి ఇద్దరూ రిజర్వాయర్లో జారారు. ఇది గమనించిన సహచర కూలీలు సాంబను పైకి లాగారు. అప్పటికే అప్పన్న రిజర్వాయర్లోకి పూర్తిగా మునిగి గల్లంతయ్యాడు. కూలీలు అందరూ ఎంత వెతికినా ఆచూకీ దొరకపోవడంతో గజ ఈతగాళ్ల వలలతో రిజర్వాయర్‌లో గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. రక్షిత మంచినీటి పథక నిర్వాహకులు ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

గాలివాన బీభత్సం



వాకాడ వద్ద రహదారికి అడ్డంగా చెట్లు



వాకాడబస్ షెల్టర్ వద్ద పడిన చెట్లు

కరప, జూన్ 29: కాకినాడ జిల్లా కరప మండల వ్యాప్తంగా శనివారం తెల్లవారు జామున గాలివాన బీభత్సానికి పలు చెట్లు విరిగిపడ్డాయి. వాకాడలో కాకినాడ-రామచంద్రపురం ప్రధాన రహదారికి అడ్డంగా నాలుగు చెట్లు, ఒక విద్యుత్ స్తంభం, కూరాడలో రెండు చెట్లు, ఒక విద్యుత్ స్తంభం నేలకొరిగాయి. పెద్దాపురప్పాడులో ఒక ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిన్నట్టు కరప సబ్‌స్టేషన్ ఏఈ సానా ఈశ్వరప్రసాద్ తెలిపారు. దీంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. వాకాడ, కూరాడ గ్రామాల్లో పడిన చెట్లను తొలగించి, స్తంభాలను నిలబెట్టి మధ్యాహ్నానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్టు ఏఈ తెలిపారు. భారీవర్షానికి పలు గ్రామాల్లో ఆకుమడులు మునిగిపోయి చల్లిన విత్తనాలు దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు.

ఏజెన్సీ సమాచారం

'అటవీ రేంజర్‌ను సస్పెండ్ చేయాలి'

కూనవరం, జూన్ 29: గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి వారి వద్ద నుంచి పెనాల్టీ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్న కూనవరం అటవీ శాఖాధికారిణి మోహిని విజయలక్ష్మిని వెంటనే సస్పెండ్ చేయాలని టీడీపీ మండల కార్యదర్శి మాజీ ఎంపీపీ పొడియం అప్పారావు అన్నారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పంద్రాజుపల్లి గ్రామానికి చెందిన పొడియం ముత్తయ్యకు ప్రభుత్వం సెటిల్‌మెంట్ పట్టాను గతంలో జారీ చేసిందని అట్టి భూమిని ముత్తయ్య వారసులు లక్ష్మీ, సుబ్బారావు, బొజ్జి సాగు చేసుకుంటున్నారన్నారు. భూమి మరమ్మతు పనుల్లో భాగంగా జేసీబీతో చదును చేసుకుంటున్నారన్నారు. అయితే కూనవరం రేంజర్ అత్యుత్సాహంతో ఆ భూమి అటవీ శాఖకు చెందిందంటూ జేసీబీను తన కార్యాలయానికి తరలించారన్నారు. బాధితులు ఇది తమ భూమి అని రెవెన్యూ అధికారులు సెటిల్‌మెంట్ పట్టా ఇచ్చారని ఎంత చెప్పినా ఆమె వినలేదన్నారు. చివరకు సెటిల్‌మెంట్ పట్టా సైతం గిరిజనులు ఆమెకు చూపించారన్నారు. అయినా ఎవరూ వారి మాటలు లెక్కచేయకుండా జేసీబీకు ముందుగా రూ.లక్ష ఫైన్ కట్టాలని గిరిజనులపై ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. చివరకు రూ.25 వేలు గిరిజనుల చేత ఫైన్ కట్టించినట్లు చెప్పారు. దీనిపై ప్రభుత్వాధికారులు, అటవీశాఖామంత్రి పవన్‌కల్యాణ్‌కు ఫిర్యాదు చేస్తామని అప్పారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు బరపాటి ప్రకాశరావు, టీడీపీ నాయకులు చెలకాని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే శిరీషాదేవి



రంపచోడవరం, జూన్29: అల్లూరి జిల్లా కలెక్టరు దినేష్‌కుమార్‌ను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి శనివారం పాడేరులో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరుకు రంపచోడవరం నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. విద్యాలయాల్లో సీట్లను కల్పించడం, మౌలిక సదుపాయాల కల్పన, వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విలీన మండలాలలో గోదావరి వరద వస్తే తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై చర్చించారు. తెలుగు యువత అధ్యక్షుడు విజయభాస్కర్ పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ బోధకులకు న్యాయం చేయాలి

రంపచోడవరం, జూన్ 29: గురుకుల విద్యాలయాల్లోని ఔట్ సోర్సింగ్ బోధకులకు, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరుతూ, వారికి టైమ్ స్కేల్ వర్తింపచేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన గురుకుల బోధనేతర ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంఘం ప్రధాన కార్యదర్శి మాదే రామచంద్రరావు విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖలలో పనిచేసే ఎస్సీ, ఎస్టీ అవుట్ సోర్సింగ్ బోధకులు, ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం సానుభూతి చూపాలని, వారు చేస్తున్న పోస్టులను డీఎస్సీ నుంచి మినహాయించి వారినే క్రమబద్ధీకరించాలని ఆయన కోరారు.

పాపికొండల విహారయాత్రకు గ్రీన్‌సిగ్నల్

దేవీపట్నం, జూన్29: పాపికొండలు విహారయాత్రకు అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శనివారం రెండు బోట్లలో సుమారు 80 మంది పర్యాటకులు వెళ్లారు. గత రెండు రోజులు క్రితం తుఫాన్ కారణంగా పర్యాటక బోట్లను అధికారులు నిలిపివేశారు. దీంతో రెండు రోజులు పాటు పర్యాటక బోట్లు ఒడ్డున నిలిచిపోయాయి. అధికారుల ఆదేశాలతో మళ్లీ యథావిధిగా యాత్ర కొనసాగుతుంది.

బాబా గుడిలో హుండీ చోరీ

చింతూరు, జూన్ 29 : ఎర్రంపేట సాయిబాబా గుడిలో శుక్రవారం అర్ధరాత్రి దాటాక చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు బాబా గుడి తాళాలు పగులగొట్టి ఆలయంలోకి చొరబడి హుండీని ఎత్తుకెళ్లారు. హుండీని కొంత దూరం తీసుకెళ్లిన ఆ వ్యక్తులు ఒక చెట్టుకింద హుండీని పగులగొట్టి అందులో భక్తులు వేసిన కానుకలను దొంగిలించారు. ఈ మేరకు చింతూరు పోలీసులు శనివారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

సీలేరు కాంప్లెక్స్ పరిధిలో అధికారుల బదిలీలు

మోతుగూడెం,జూన్29: సీలేరు కాంప్లెక్స్ ఏపీజెన్కో చీఫ్ ఇంజనీర్ జవహర్‌రెడ్డి శనివారం పదవి విరమణ పొందారు. ఈయన స్థానంలో విజయవాడ స్టేజ్ వన్ ఎస్‌ఈగా విధులు నిర్వహిస్తున్న విజయ వాసుదేవరావుకు చీఫ్ ఇంజనీర్‌గా పదోన్నతి కల్పిస్తూ మోతుగూడెంలో బాధ్యతలు చేపట్టాలని ఏపీ జెన్కో ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఓఅండ్ఎం ఎస్‌ఈగా ప్రస్తుతం విధులు చేపడుతున్న ఎస్‌హెచ్ మీరాను విజయవాడ ఆర్టీపీసీ బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన స్థానంలో విజయవాడ ఆర్టీపీలో ఈఈగా పనిచేస్తున్న డి. చిన్న కామేశ్వరరావును ఏపీ జెన్కో ఓ అండ్ఎం ఎస్‌ఈగా పదోన్నతి కల్పిస్తూ ఏపీజెన్కో ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సీలేరు కాంప్లెక్స్ ఎస్‌ఈగా విధులు చేపడుతున్న కేకేవీ ప్రశాంత్‌కుమార్‌ను విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో విద్యుత్ సౌధలో విధులు నిర్వహిస్తున్న రామభద్రరావుకు పదోన్నతి కల్పిస్తూ సీలేరు కాంప్లెక్స్ ఎస్సీ సివిల్‌గా బాధ్యతలు చేపట్టాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ జగదీశ్

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): పోలీసులు నిరంతరం విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జగదీశ్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరి నదిలో దూకి ఓ మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించగా టూటౌన్ పోలీసులు అప్రమత్తమై జాలర్ల సహాయంతో రక్షించిన విషయం తెలిసిందే. వేగంగా స్పందించి ప్రాణాలు కాపాడిన ఎస్ఐ పీవీ రత్తయ్య, కానిస్టేబుల్స్ వై.లీలాకుమార్, బీవీ రమణ, ముగ్గురు జాలర్లను ఎస్పీ జగదీశ్ శనివారం సత్కరించి ప్రశంసాపత్రాలను అందజేశారు. మహిళ విషయంలో తమ సిబ్బంది కనబర్చిన తీరు అభినందనీయమన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వసుంధర



రాజానగరం పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు వైద్యాధికారి వసుంధర

రాజానగరం, జూన్ 29 : ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు అధికారి డాక్టర్ వసుందర పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి సూచించారు. రాజానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్‌సీ)ని శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. గ్రామాల్లో తాగు నీటిని క్లోరినేషన్ చేయాలని, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతిరోజు ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి ఆరా తీయాలని సూచించారు. డయేరియా ఫీవర్ కేసులు ఏమైనా ఉంటే పీహెచ్‌సీకి రిఫర్ చేసేలా చూడాలని సూచించారు. ఈనెల 18 నుంచి ఆగస్టు 2వరకు జరిగే ఎల్‌సీడీసీ సర్వేను విజయవంతం చేసే దిశగా కృషిచేయాలని సూచించారు. అనుమానిత చర్మవ్యాధుల కేసును పీహెచ్‌సీకి రిఫర్ చేయాలని, డయాబెటిక్ హెచ్ఐవీ తదితర టీబీ కేసులను ప్రత్యేక శ్రద్ధతో చూడాలన్నారు. అతిసార వ్యాధి కేసులు, జ్వరాలు పరిస్థితులపై సంబంధిత వైద్య సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. టీబీ, లెప్రసీ రిజిస్టర్లు, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్షలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. లెప్రసీ డిపీఎమ్మార్ అక్టివిటీస్ ప్రతినెలా 10, 11 తేదీల్లో తప్పక జరగాలని, ఎల్‌సీడీసీ ట్రైనింగ్ ఏఎన్ఎం, ఆశాలకు ఆశ-డే నాడు నిర్వహించాలని ఆదేశించారు. హైరిస్క్ ఏరియాలను ముందుగా గుర్తించి ఎల్‌సీడీసీ యాక్షన్ ప్లాన్‌లో చేర్చాలని సూచించారు. టీబీ కేసులు ధృవీకరించి, టీబీ కేసుల్లో వచ్చే సైడ్ ఎఫెక్ట్ ఎలా ట్రీట్ చేయాలి, లోటీఎంఎల్ కో-మార్బిడ్ ఉన్నా వారికి టీబీ స్క్రీనింగ్ తప్పక జరగాలని వైద్యాధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ ఎంవో డాక్టర్ ఉదయ్ ఏంజెల్, పిహెచ్‌ఎన్ఈ మంగతాయారు, ఎంపీహెచ్ఎస్ ఎన్‌వీవీ రమణ, హెచ్‌వీ రత్నకుమారి, సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోండి

రంగంపేట, జూన్ 29: సీజనల్ వ్యాదులు ప్రబలకుండా మండలంలోని అధికారులు అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని రంగంపేట మండల విస్తరణాధికారి పి.వెంకటరత్నం సూచించారు. జిల్లా కలెక్టర్‌వారి ఆదేశాల మేరకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు, చర్యలు గురించి చర్చించుటకు మండలంలోని మెడికల్,పంచాయితీరాజ్, ఐసీడీఎస్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.

రసాయన రహిత ఆహారపదార్థాలతో

వ్యాధి నిరోధక శక్తి పెంపు

రాజానగరం, జూన్ 29: దైనందిన జీవితంలో ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రసాయన రహిత కూరగాయలను, పండ్లను తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని కెవికె హెడ్ వీఎస్‌జిఆర్ నాయుడు అన్నారు. కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రంలో కూరగాయల పెంపకంలో సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శనివారం శిక్షణ, సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెవికె, జిల్లా ఏపీ కమ్యూనిటీ బేస్డ్ నేచురల్ ఫామింగ్ సహకారంతో ప్రకృతి వ్యవసాయంలో వరి, కూరగా యలను పండిస్తున్నామని, విషపూరితమైన రసాయనాలు ఏమీ లేకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఆత్మ మోడల్‌గా పందిరి కూరగాయలు, వంగ, బెండ, గోరుచిక్కుడు, బీట్రూట్, క్యారెట్, ఆకుకూరలను 10,20 సెంట్లు మోడల్స్‌ను ప్రదర్శనలుగా చేపట్టామన్నారు. ఆత్మ పీడీ జ్యోతిర్మయి మాట్లాడుతూ కెవికె సహకారంతో రైతు ప్రయోజనార్థం, విజ్ఞానదాయకమైన ఎన్నో శిక్షణా కార్యక్ర మాలను చేపట్టామన్నారు. ఉద్యాన పంటల అధికారి జేవీఆర్ సత్యవాణి మాట్లాడుతూ సమతుల్య ఆహారంలో కూరగాయల పాత్ర చాలా ప్రధాన మైంద న్నారు. ఐకార్, కెవికె, ఆత్మ తూర్పుగోదావరి జిల్లా సౌజన్యంతో ఈనిర్వ హించిన ఈశిక్షణా కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ సభ్యులు ఎ.వెంకట్రావు, వ్యవసాయశాఖ, కెవికె శాస్త్రవేత్తలు రఘునందన్,విబి నాగేశ్వరరెడ్డి, సంజయ్, వినాయక్ హెగ్డే, టి.విజయవర్ధన్మరి, కలవచర్ల, రాజానగరం, సీతారాంపురం, నరేంద్రపురం, నాగులపల్లి, యు.కొత్తపల్లి, కోటికేశ్వవరంకు చెందిన రైతులు పాల్గొన్నారు.

'ప్రభుత్వానికి పేరు తెచ్చే విధంగా పెన్షన్లు పంపిణీ చేయాలి'

కడియం, జూన్ 29: ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా చేపట్టాలని ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పెన్షన్ల పంపిణీ ఉద్యోగులతో ఎంపీడీవో రాజ్‌మనోజ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు సాధ్యం కాని హామీలు ఇచ్చారంటూ వైసీపీ నాయకులు అవహేళన చేసారన్నారు. సాధ్యమవుతుందనే విషయాన్ని 1వ తేదీ సోమవారం కూటమి ప్రభుత్వం నిరూపిస్తుందన్నారు.

పింఛన్ల మంజూరుకు రంగం సిద్ధం

కోరుకొండ, జూన్ 29: కోరుకొండ మండలంలో 12473 మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పింఛన్లు అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కోరుకొండ ఎంపీడీవో హేమ సుందరరావు తెలిపారు. అందరికీ సక్రమంగా పింఛన్లు అందేట్లు ఏర్పాట్లు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు.

అనుమతి లేకుండా నిర్మించిన షెడ్డు కూల్చివేత

కడియం, జూన్ 29: అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో షెడ్డు నిర్మించారంటూ దానిని శనివారం అధికారుల సమక్షంలో కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే కడియంలో రైతుబజార్ నిర్మాణానికి ప్రభుత్వ భూమిని కేటాయించారు. దాని ప్రక్కనే వైసీపీ నాయకుడు గిరజాల బాబు నిర్మించిన షెడ్డుకు అనుమతులు లేవంటూ శనివారం అధికారులు కూల్చివేశారు. ప్రక్కన కట్టబోయే రైతుబజార్‌కు సంబంధించి సిమెంట్ తదితర మెటీరియల్స్ ఉంచడానికి ఈ షెడ్డు నిర్మించినట్లు గిరజాల బాబు తెలిపారు. రైతుబజార్ నిర్మించే స్థలం ప్రక్కన పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్నట్లు గుర్తించి ఈ నెల 26న కాంట్రాక్టర్ గాలి సుబ్బరాజు కనస్ట్రక్షన్ కంపెనీకి నోటీసు ఇచ్చారు. రైతుబజార్ నిర్మించే స్థలం తాము ఎలాంటి కట్టడం చేపట్టలేదని, ఆషెడ్డుకు ఎటువంటి సంబంధం లేదని లిఖిత పూర్వకంగా గాలి సుబ్బరాజు కనస్ట్రక్షన్ కంపెనీవారు రాసి ఇచ్చారు. ఇది సొంత కార్యాలయంగా కొనసాగించేందుకు చేసిన ప్రయత్నంగా గుర్తించిన గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసుల సహకారంతో కూల్చివేశారు. త్వరలోనే రైతుబజార్ నిర్మాణం చేపడతామని టీడీపీ నాయకులు తెలిపారు. దీనితో పాటు నిర్మించిన ఇతర కట్టడాలపై కూడా విచారణ చేపట్టడానికి అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

వెంకటనగరం పంపింగ్ స్కీమ్ ద్వారా సాగునీరు

● ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి

రాజమహేంద్రవరం రూరల్, జూన్ 29: రాజమహేంద్రవరం రూరల్ మండలం పాత వెంకటనగరం పంపింగ్ స్కీమ్ ద్వారా 2వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. శనివారం సాయంత్రం వెంకటనగర పంపింగ్ స్కీమ్ కు ఆయన కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ రైతులకు ఇబ్బందిలేకుండా ఖరీఫ్‌కు సాగునీరు అందిస్తున్నామన్నారు. ఈ పంపింగ్ స్కీమ్ ద్వారా వెంకటనగరం, కాతేరు, కొంతమూరు, తొర్రేడు గ్రామాల పరిధిలో వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందన్నారు. అనంతరం నీటీపారుదలశాఖ అధికారులతో గోరంట్ల సమీక్షించారు. ఈ పంపింగ్ స్కీమ్ కు సంబంధించిన పంపుహౌస్ స్టేషన్, కాలువల పునరుద్ధరణకు అంచనా వేయాలని ఆదేశించారు. ఎలక్ట్రికల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి పంపింగ్ స్కీమ్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం తొర్రేడు గ్రామంలో ఉన్న టిడ్కో ఇళ్లను గోరంట్ల సందర్శించి అక్కడ ఉన్న ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అర్ధుక్కడ గంజాయి బ్లేడు బ్యాచ్‌లు రాత్రివేళలో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక ప్రజలు తీసుకువెళ్ళడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పోలీసులతో ఫోనులో మాట్లాడి నైట్ పెట్రోలింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగిషన్ డీఈ ఆనంద్, ఏఈ ప్రసన్న కుమార్ తొర్రెడు, వెంకటనగరం రైతులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థుల అపూర్వ కలయిక

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 29: ఆంధ్రా యూనివర్శిటీ ఇంజినీరింగ్ క్యాంపస్ 1975-80 బ్యాచ్ బీటెక్ విద్యార్థులు 44 ఏళ్ళ తర్వాత రాజమహేంద్రవరంలో కలుసుకున్నారు. రాజమహేంద్రవరం గౌతమి ఘాట్ మహంకాళేశ్వరాలయం ఎదురుగా ఉన్న అరుణ ప్యాలెస్‌లో శనివారం ఆత్మీయంగా కలిశారు. వీరిలో రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ టీకే విశ్వేశ్వరరెడ్డి ఉన్నారు. 44 ఏళ్ల తరువాత స్నేహితులంతా కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

నేడు రౌండు టేబుల్ సమావేశం

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 : రాజమహేంద్రవరం ఆర్యాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంకు పరిరక్షణే ధ్యేయంగా రౌండు టేబుల్ సమావేశం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు శనివారం తెలిపారు. రాజమహేంద్రవరం సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే సమావేశానికి వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు హాజరవుతారని వెల్లడించారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన బత్తుల

కోరుకొండ, జూన్ 29: కోరుకొండ మండల పరిషత్ కార్యాలయాన్ని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆకస్మికంగా సందర్శించారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మింగా సందర్శిస్తున్నారు. శనివారం ఉదయం సీతానగరం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే మధ్యాహ్నం కోసం కోరుకొండ ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు.

పంచాయతీలలో అక్రమాలపై ఎమ్మెల్యే ఆగ్రహం

సీతానగరం, జూన్ 29: మండలంలోని పలు పంచాయతీలలో జరిగిన అక్రమాలపై రాజానగరం ఎమ్మె ల్యే బత్తుల బలరామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సత్వరమే పంచాయతీలకు సంబంధించిన రికార్డులు తీసుకుని ఐదు రోజులలో నిర్వహించే సమీక్ష సమావేశానికి రావాలని ఆదేశించారు అనంతరం పదవీ విరమణ చేసిన ఎంఈవో2 ముత్యాలరావు అభినందన సభకు హాజరై ఆయనకు అభినందనలు తెలిపారు.

ఉద్యోగ విమరణ పొందిన సిబ్బందికి ఎస్పీ సత్కారం



ఎస్పీతో సత్కారం పొందిన పోలీసులు

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ జగదీశ్ ఘనంగా సత్కరించారు. అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్) టి.సర్కార్,ఇనస్పెక్టర్(పీసీఆర్) సీహెచ్ సూర్యభాస్కరరావు, ఎస్సై (ఎస్‌బీ) ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్సై(ట్రాఫిక్) కె.జయప్రసాద్, ఏఆర్ఎస్సై ఎస్.వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ వీ.కృష్ణ ఉద్యోగ విర మణ పొందారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.అనీల్ కుమార్, ఎస్‌బీ డీఎస్పీ డి.ప్రభాకర్, డీఎస్పీ సౌత్‌జోన్ అంబికా ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్.రఘురాం, ఉపాధ్యక్షుడు జె.సాయి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులకు గుర్తింపు

రంగంపేట, జూన్ 29: అంకిత భావంతో పనిచేసే ఉద్యోగులు ఆయా పాఠశాలల్లోనూ, ప్రజల హృదయాల్లో గుర్తింపు పొందుతారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారధి అన్నారు. శనివారం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసే సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు వాడ్రేవు సుభద్ర, కార్యాలయ సబార్డినేట్ యండమూరి వీరవెంకట రంగమణిల పదవీ విరమణ వీడ్కోలు సన్మాన సభకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సుభద్ర చేసిన సేవలు మరుపురానివన్నారు. ఈ సందర్భంగా సుభద్ర,రంగమణిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించి, అభినందించారు.

అరాచక శక్తుల ఆటకట్టిస్తాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, జూన్ 29 : గత ఐదేళ్లుగా వైసీపీ నిర్వాకం వల్ల పెరిగిన అరాచకాన్ని కూకటివేళ్లతో పెకలించేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. రాజమహేంద్రవరం తిలక్‌రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి విజయం సాధించడంతో నగర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తీరుస్తామ న్నారు. అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకువెళ్తుంటే ఓర్వలేని తనంతో కొన్ని చెడు కార్యక్రమాలు చేసి మాకు ఆపాదించే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. వాహనం దగ్ధమైన సంఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని బొమ్మూరు సీఐకి చెప్పామన్నారు. దీనిని రాజకీయం చేయడం తగదన్నారు. భరత్ రామ్ బాతురూమ్‌లో కాలుజారి పడ్డా దానికి కూటమి నాయకులే కారణమనేలా తయారయ్యాడన్నారు. ఇసుకకు సంబంధించి ప్రభుత్వానికి లెక్కలు చెప్పాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఎవరెవరో తమ పేర్లును వాడుకుంటే దానికి తాము బాధ్యులముకాదన్నారు. కోటిలింగాలరేవులో బ్లాక్ సాయిల్ మాయంపై విచారణ చేపట్టాలని అధికారులకు సూచించామన్నారు.సమావేశంలో జనసేన నగర అధ్యక్షుడు వై శ్రీనివాస్,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జి రాంబాబు, టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాదా, కిలపర్తి శ్రీనివాస్, శెట్టి జగదీష్, కంటిపూడి శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షుడు బుడ్డిగ రవి, బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంపీ కార్యాలయ అధికారి



కలెక్టర్ ప్రశాంతికి స్వామి వివేకానంద పుస్తకాన్ని అందజేస్తున్న ఎంపీ కార్యాలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 : జిల్లా కలెక్టర్‌గా ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పి.ప్రశాంతిని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కార్యాలయం కార్యనిర్వహణ అధికారి పెనుమర్తి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్‌లో శనివారం ఎంపీ తరపున కలిసిన శ్రీనివాస్ కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందకు సంబంధించిన పుస్తకాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

'రబీ ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి'

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 2023-24 సంవత్సరం రబీ పంట ధాన్యం బకాయిలను విడుదల చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.జమలయ్య అన్నారు. రాజమహేంద్రవరం ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం బకాయిల కోసం జూలై 1, 2, 3 తేదీల్లో మండల కేంద్రాల్లో అధికారులకు రైతులతో అర్జీలు ఇప్పించాలని నిర్ణయించామన్నారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేపూడి జ్యోతిరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కూండ్రపు రాంబాబు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు పంతం నాగేశ్వరరావు, తోట లక్ష్మణరావు, చిట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కామరాజుపేట సొసైటీ పరిధిలో సభ్యులు కంప్యూటరైజేషన్ చేయించుకోవాలి'

గోకవరం, జూన్29: మండలంలోని కామరాజుపేట శ్రీ వేణుగోపాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ పరిధిలో గల సభ్యులందరూ తమ రికార్డుల వివరాలను తప్పనిసరిగా కంప్యూటరైజేషన్ చేసుకోవాలని ఆ సంఘం సీఈవో కామిశెట్టి వీరభద్రరావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలమేరకు సొసైటీ పరిధిలో ఉన్న కామ రాజుపేట, సూదికొండ, కొత్తపల్లి, ఠాకూరుపాలెం, మల్లవరం, శివరామపట్నం, భూపతిపాలెం గ్రామాలకు చెందిన సంఘ సభ్యుల రికార్డులను గత రెండు నెలలుగా కంప్యూటరైజేషన్ చేస్తామన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకుని ఇంతవరకు ఏవిధమైన లావాదేవీలు జరపని సభ్యులు సంఘంలో సభ్యుడిగా కొనసాగాలంటే తమ రికార్డులను వెంటనే కంప్యూటరైజేషన్ చేయించుకోవాలన్నారు. ఇందుకోసం ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫొటోలు, ఫోన్ నెంబరుతో తమ కార్యా లయంలో సంప్రదించాలని సీఈవో వీరభద్రరావు తెలిపారు.

ప్రసన్నాంజనేయ స్వామికి తులాభారం చెల్లించిన నల్లమిల్లి



ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పటికి బెల్లం తులాభారంతో అభిమాని మొక్కు చెల్లిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, జూన్ 29 : సార్వత్రిక ఎన్నికలలో అనపర్తి ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధిస్తే మహేంద్రవాడ గ్రామంలోని ప్రసన్నాంజనేయ స్వామికి పటిక బెల్లం తులా భారం ఇస్తానని నల్లమిల్లి అభిమాని మల్లిడి సత్యనారాయణరెడ్డి మొక్కుకున్న మొక్కును శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి చెల్లించారు. మందుగా ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు తేతలి అబ్బాస్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసిన ఎమ్మెల్యే బత్తుల



మంత్రి మనోహర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల

కోరుకొండ, జూన్29: రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి, జనసేన పార్టీ అగ్రనేత నాదెండ్ల మనోహర్‌ను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మధురుపూడి విమానాశ్రయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రినాదెండ్ల కాకినాడ జిల్లాలో పర్యటించి తిరిగి వెళుతున్న సమయంలో శనివారం సాయంత్రం మధురుపూడి విమానాశ్రయం వద్ద ఎమ్మెల్యే బలరామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

శ్రీరంగపట్నం బురదకాలువ పనుల పరిశీలించిన ఎమ్మెల్యే

రైతులకు సకాలంలో సాగునీరు అందించడం కోసం వ్యవసాయాన్ని పండుగ చేయడమే తన లక్ష్యమని ప్రకటించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందుకు తగట్టుగా కాలువ పూడిక తీత పనులు చేపట్టారు. శనివారం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం, బురదకాలువ పూడికతీత పనులను రైతులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.

సీలేరులో బాలుడి మృతదేహం లభ్యం

మోతుగూడెం, జూన్29: సీలేరు నదిలో బాలుడి మృతదేహం శనివారం లభ్యమైంది. ఒడిసా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా మడతల్ గ్రామానికి చెందిన సోయం ముఖేష్ కుమారుడు సింకును తీసుకుని చింతూరు మండలం కొత్తపల్లిలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చాడు. శుక్రవారం సీలేరు వద్దకు వెళ్లగా సింకు ప్రమాదవశాత్తు నదిలో పడిపోయాడు. మోతుగూడెం ఎస్ఐ జి.గోపాలరావు సిబ్బందితో గాలింపులు చర్యలు చేపట్టారు. సింకు మృతదేహం శనివారం లభ్యమైంది. మృతదేహాన్ని చింతూరు ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

రేపు ఇంటికే పింఛన్లు

- జిల్లాలో 2.44 లక్షల మంది లబ్ధిదారులు

- రూ.165.13 కోట్ల నగదు పంపిణీ : కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ/రూరల్ , జూన్ 29 : జిల్లాలో జూలై 1న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించిన ఏర్పాట్లపై ఆదేశాలు ఇచ్చారు. ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరగాలన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభించి జూలై 1నే వంద శాతం మేర పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామ,వార్డ్ సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల నుంచి జూనియర్ అసిస్టెంట్ తదితర సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు.జిల్లాలో 2,44,302 మంది లబ్ధిదారులకు రూ.165.13 కోట్ల నగదు పంపిణీ చేస్తామన్నారు.

పర్యాటక అభివృద్ధిపై నివేదిక ఇవ్వండి

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ నివేదిక అందజేయాలని టూరిజం అధికారులను కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శనివారం జేసీ ఎస్.తేజ్‌భరత్‌తో కలసి పర్యాటకరంగంపై సమీక్షించారు. కడియం నర్సరీలకు ప్రత్యేక స్థానం ఉందని, పీపీపీ విధానంలో దీనిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు.గోదావరి గట్టును ఆనుకుని బోటింగ్, క్రీడలు,ఉల్లాసం కల్పించే ఇతర ప్రాజెక్టులపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. పర్యాటక శాఖ ఆర్డీ వి.స్వామినాయుడు జిల్లాలోని అవకాశాలపై వివరించారు.గోదావరి బ్రిడ్జిలో 116 ఎకరాల లంక ఉందని, పురుషోత్తపట్నం ఆవ ప్రాంతంలో 7 ఎకరాల భూమి ఉందని చెప్పారు. వాటన్నింటిపై నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.హేవలాక్ బ్రిడ్జిపైనా సమీక్షించారు. జిల్లా టూరిజం అధికారి పి.వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో కాచిచల్లార్చిన నీటిని ఇవ్వాలి

డయేరియాపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశం



రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 : సీజనల్ వ్యాధుల నివారణ కు సమగ్ర విధానాలు అమలు చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శనివారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారులు, ఇతర అనుబంధశాఖల అధికారులతో సమీక్షించారు. సంబంధిత సమన్వయశాఖల అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు.డయేరియా నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. డయేరియాకు సంబంధించి ఎలాంటి లక్షణాలు గుర్తించినా వెంటనే అప్రమత్తం కావాలన్నారు. గ్రామాల్లో ఓహెచ్‌ఆర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేసి నివేదిక అందజేయాలన్నారు. ఎవరైనా క్లోరినేషన్ చేయించకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు కాచి చల్లార్చిన తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీ రాణి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ సూర్యప్రభ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

రాజమహేంద్రవరం, జూన్29(ఆంధ్రజ్యోతి) : పేదల ఇళ్ల కాలనీ నిర్మాణాలను కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం వేగవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. జిల్లాలోని గృహ నిర్మాణాలపై శనివారం రాత్రి ఆమె హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. హౌసింగ్ ఏఈ జి. పరశురాం ప్రస్తుతం జిల్లాలోని గృహ నిర్మాణాల పరిస్థితిని వివరించారు జిల్లాలో మొత్తం 71,424 ఇళ్ల నిర్మాణం లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 25,228 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. బీబీఎల్ కింద 25,436, ఫ్లింత్ బీమ్ కింద 2440, బేస్‌మెంట్ స్థాయిలో 7435, లింటెల్ లెవల్‌లో 1970, రూఫ్ లెవెల్‌లో 2030, రూఫ్‌కాస్ట్ స్థాయిలో 2959 ఉన్నాయన్నారు.ఇంకా 3926 ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టవలసి ఉందని చెప్పారు.

నామినేటెడ్ ఆశలు



నేతల వద్ద క్యూ

- సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్
- మాజీల ఎదురుచూపులు
- సీటు త్యాగం చేసిన వారు ప్రయత్నాలు
- మూడు పార్టీల నుంచి తీవ్ర పోటీ
- ఏడు నియోజకవర్గాల్లోనూ ఇదే తీరు
- పదవులకు ఎవరికి వారే సిఫార్సులు
- కొత్తగా వచ్చేవారికి ప్రాధాన్యమివ్వం
- కష్టపడిన వారికే పదవులన్న అధిష్ఠానం
- జిల్లాలో వందల సంఖ్యలో పోస్టులు
- పంచేసుకుంటున్న నాయకులు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఐదేళ్ల జగన్ ప్రతీకారేచ్ఛకు చెట్టుకొకరు.. పుట్టకొకరుగా మారిపోయారు.. నాయకులు కనిపించడమే మానేశారు.. ఎన్నికల ముందు మాత్రం అంతా బయటకొచ్చేశారు.. కూటమి గెలుపునకు సాయశక్తులా ప్రయత్నించారు.. ప్రతి ఓటరుకు తమ మాటగా చెప్పి ఓటు సడలిపోకుండా ప్రయత్నించారు. ప్రస్తుతం అధికారం చేపట్టడంతో నామినేటెడ్ పదవులకు క్యూకడుతున్నారు.. ఎమ్మెల్యేలుగా విజేతలైన నాయకులను మా సంగతేంటని అడుగుతున్నారు..మరోవైపు నామినేటెడ్ పదవుల కేటాయింపునకు కసరత్తు ఆరంభించినట్టు ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో ఆశావహుల్లో సందడి మొదలైంది.ఈ నేపథ్యంలో ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు.

పదవుల పందేరం..

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో గత వైసీపీ పాలనలో ఇబ్బందులు పడి, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నేతలు నామినేటెడ్ పదవులకు ఎదురుచూస్తున్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు కారణంగా ఎమ్మెల్యే సీట్లు కోల్పోయిన నేతలు గతంలో అధిష్ఠానం ఇచ్చిన హామీ అమలుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానం ఉన్న సంగతి తెలిసిందే. పొత్తులో భాగంగా రాజమహేంద్రవరం ఎంపీ స్థానం బీజేపీకి దక్కగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పోటీ చేసి విజయసాధించారు. ఇక అనపర్తి సీటు అనూహ్యంగా బీజేపీకి వెళ్లింది.దీంతో టీడీపీ నాయకుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ టికెట్ మీద పోటీ చేసి గెలిచారు. కానీ అక్కడ బీజేపీ టికెట్ పొందిన కృష్ణంరాజు కూడా తనకు పార్టీ నుంచి ఏదైనా గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నారు. అక్కడ జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఏదైనా పదవి కోసం ఆశిస్తున్నారు. రాజమహేంద్రవరం సిటీ నుంచి చాలా మంది ఆశావహులు ఉన్నారు. టీడీపీ సీనియర్ నేత గన్నికృష్ణకు ఏదైనా పదవి రావొచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇక ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కూడా తన అనుచరుల్లో కొందరికైనా ఏవైనా పదవులు రప్పించే ప్రయత్నాల్లో ఉన్నారు. జనసేన ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణకు ఏదైనా నామినేటెడ్ పదవి వస్తుందనే ప్రచారం ఉంది. ఆయనకు మేయర్‌గా అవకాశం ఇస్తామని గతంలో నేత లు హామీ ఇచ్చినట్టు కూడా సమాచారం ఉంది. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి తన అను చరులకు కొన్ని పదవులు అడిగే ప్రయత్నంలో ఉన్నారు. రాజా నగరం టికెట్ జనసేనకు ఇవ్వడం వల్ల బత్తుల బలరా మకృష్ణ ఎమ్మెల్యే అయ్యారు. అక్కడ టికెట్ త్యాగం చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణకు అప్పట్లో ఎమ్మెల్సీ ఇస్తామని స్వయంగా చంద్రబాబు చెప్పి నట్టు ప్రచారం ఉంది.నిడదవోలు సీటు మంత్రి కందుల దుర్గేష్ ఇవ్వడం వల్ల అక్కడి టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు కూడా టికెట్ త్యాగం చేశారు. దీంతో ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తారనే హామీ వచ్చి నట్టు ప్రచారం ఉంది. అయితే ప్రస్తుతం ఎమ్మెల్సీలు వెం టనే వచ్చే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో రాజానగరం నుంచి బొడ్డు వెంకటరమణ,నిడదవోలు నుంచి బూరు గుపల్లి శేషారావుకు ఈలోపు ఏదైనా పదవులిస్తారా లేదా.. ఎమ్మెల్సీల కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉండమంటారా అనేది చర్చనీయాంశంగా ఉంది. కొవ్వూరు నుంచి మాజీ మంత్రి కెఎస్ జవహర్‌కు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి వస్తుందనే ప్రచారం ఉంది. ఇక్కడ నుంచి ఇంకా కొంత మంది పదవులు ఆశిస్తున్నారు. గోపాలపురం నియోజక వర్గం నుంచి చాలా మంది నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. జడ్పీ మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపి రాజుకు ఏదైనా అవకాశం ఉండొచ్చనే ప్రచారం జరుగు తోంది. ప్రస్తుతం రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్ మెంట్ అథార్టీ (రుడా) పాలకవర్గం కూడా ఖాళీగా ఉంది. టీడీపీ అధికారంలోకి రావడంతో వైసీపీ ఏర్పాటు చేసిన రుడా ఉంటుందా రూపం మారుతుందా అనే చర్చ కూడా జరుగుతోంది. ఎందుకంటే 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినపుడు గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టీ (గుడా) ఏర్పాటు చేసింది. దాని పరిధి కాకినాడ వరకూ ఉండేది. దానికి గన్నికృష్ణను చైర్మన్‌గా నియమించింది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక గుడాను విభజించి రాజమహేంద్రవరం కేంద్రంగా రుడా, కాకినాడ కేంద్రంగా కుడా ఏర్పాటు చేశారు. రుడా ఏర్పాటు చేసినా పూర్తి స్థాయి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదు.రుడా తొలి చైర్మన్‌గా మేడపాటి షర్మిళారెడ్డి, రెండో చైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు బాధ్యతలు నిర్వహించారు. చంద్రబాబు ప్రభుత్వం రుడా పరిధిని విస్తరించి, పేరు మారుస్తారా.. లేకా యథావిధిగా కొనసాగిస్తారా అనేది తేలవలసి ఉంది. దేవస్థాన చైర్మన్లు, కమిటీలు, సత్రాలు చాలా ఉంటాయి. వీటిలో కూడా చాలా మంది కి రాజకీయ పునరావాసం కల్పిస్తారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి పదవులు ఉంటాయి. మార్కెట్ కమిటీల ద్వారా కొందరికి అవకాశం కల్పిస్తారు. కార్పొరేషన్ల ద్వారా కొందరికి అవకాశం ఉంటుంది.టీటీడీ బోర్డు మెంబర్‌గా జిల్లాలో ఒకరికైనా అవకాశం వస్తుందనే వాదన ఉంది. ఈ సారి నామినేటెడ్ పదవుల కోసం పోటీ బాగా పెరిగింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీలలో కూడా ఆశావహులు ఎక్కువగా ఉన్నారు.

వీరికే పదవులు దక్కేది

టీడీపీని కష్టకాలంలో కూడా కాపాడుకుని, వైసీపీ వేధింపులను కూడా లెక్క చేయకుండా పార్టీనే అంటిపెట్టుకుని ఉన్న వారికే ఎక్కువ అవకాశాలు ఉంటాయని నాయకులు బహిరంగంగా చెబు తున్నారు. ఏగాలికా ఆగొడుగు పట్టే నేతలకు ప్రాధాన్యత ఇవ్వడం కుదరదని ఇప్పటికే ఎక్కడికక్కడ కుండబద్దలు కొట్టారు. అధికారంలో లేనప్పుడు వైసీపీనేతలతో అంటకా గిన వారి జాతకాలు అధిష్ఠానం వద్ద ఉన్నట్టు సమాచా రం. ఇక జనసేన నుంచి కూడా ఎక్కువ మంది పదవులు ఆశిస్తున్నారు. సిటీలో కార్పొరేషన్ ఎన్నికలు జరిగితే చాలా మందికి పదవులు వస్తాయి. రూరల్‌లో చాలా పం చాయతీలకు ఎన్నికలు జరగవలసి ఉంది.వాటి విలీనం పూర్తయితే రాజమహేంద్రవరం కార్పొరేషన్ పరిధి పెరుగుతుంది. గ్రేటర్ రాజమహేంద్రవరం అవుతుంది. దానికి తగట్టు డివిజన్ల సంఖ్య పెరిగి ఎక్కువ మందికి పదవులు వస్తాయి.ఇటీవల సొసైటీలు పాలకవర్గాలు ఖాళీ అయ్యాయి. కానీ అక్కడ ఎక్కువ అవినీతి జరిగిందనే కారణంతో నేతలను నామినేట్ చేయకుండా అధికారులనే పర్సన్ ఇన్‌చార్జిలుగా నియమించారు. కొంత కాలంలోనే నామినే టెడ్ పదవుల జాతరకు నోటిఫికేషన్ ఇస్తారు. ఇక వచ్చే రోజులన్నీ కూటమి నేతలకు పండగే.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యేలు

రాజమహేంద్రవరం సిటీ/అనపర్తి, జూన్ 29 : జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని శనివారం పలువురు ఎమ్మెల్యేలు కలిసి అభినందనలు తెలిపారు.ఆమె శుక్రవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వేర్వేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. అభివృద్ధికి సహకరించాలని కోరారు.



కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ ప్రశాంతిని కలిసి అభినందనలు తెలియజేస్తున్న ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి వాసు, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకటరాజు

అభ్యర్థుల ఖర్చులపై ఆడిట్

రాజమహేంద్రవరం సిటీ/రూరల్ జూన్ 29 : సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చులపై ఏజెంట్ల సమక్షంలో ఆడిట్ జరిగింది. కలెక్టరేట్‌లో శనివారం రాజమహేంద్రవరం పార్లమెంట్, అనపర్తి, రాజానగరం, రాజమహేంద్రవరం సిటీ, రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు చేసిన ఖర్చులను వ్యయ పరిశీలకుల సమక్షంలో సంబంధిత వివరాలు రిజిస్టర్లు తనిఖీ చేశారు. కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జూలై 4వ తేదీ నాటికి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల వ్యయ వివరాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించాలన్నారు. నియోజకవర్గాల వారీ అకౌంట్ వివ రాలు వ్యయపరిశీలకులు నితిన్ కురైన్, రోహిత్ నగర్ , జై అరవింద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జేసీ తేజ్ భరత్, నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, నియోజకవర్గాల వారి అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



దిగొచ్చాయ్!

తగ్గిన కూరగాయల ధరలు

రాజమహేంద్రవరం అర్బన్, జూన్ 29 : కూరగాయల ధరలు దిగొస్తున్నాయి. బెండకాయలు, దొండకాయల ధరలు భారీగా పతనమయ్యాయి. జిల్లాలోని అన్ని రైతు బజార్లలో బెండకాయలైనా, దొండకాయలైనా కిలో రూ.14లు ధర మాత్రమే ఉంది. దోసకాయలు కూడా కిలో రూ.14లకే దొరుకుతున్నాయి. టమోటా ధర చాలా వరకూ తగ్గింది. రైతు బజారులో శనివారం కిలో టమోటా రూ.44లకు విక్రయించడం గమనార్హం. గత కొద్దిరోజులుగా టమోటా ధరలు అన్ని వర్గాల వినియోగదారులను భయపెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మూడు రోజుల కిందటే చిత్తూరు జిల్లా నుంచి టమోటాలను తీసుకొచ్చి సబ్సిడీ ధరలపై కిలో రూ.50లు చొప్పున రైతు బజార్ల ద్వారా విక్రయించిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజు నుంచే విచిత్రంగా టమోటా ధరలు తగ్గుతూ రావడం విశేషం. ఇక రైతుబజార్లలో ఒక్క దొమ్మేరు రకం వంకాయలు మినహా మిగిలిన వంకాయల ధరలు అందుబాటులోనే ఉన్నాయని చెప్పాలి. నలుపు బాంబులు కిలో రూ.20, సర్పవరం, గులాబీ కిలో రూ.24, తెలుపుచార కిలో రూ.26లకు విక్రయిస్తున్నారు. దొమ్మేరు రకం కిలో రూ.42ల ధర ఉంది. పచ్చిమిర్చి కిలో రూ.36లకు తగ్గింది. బీరకాయలు పందిరి రకం కిలో రూ.38, కాకరకాయలు కిలో రూ.42 ధర ఉంది. గోరుచిక్కుళ్లు రూ.54, పొట్లకాయ ఒకటి రూ.20, చిక్కుళ్లు రూ.86, చేమదుంపలు రూ.42, క్యాప్సికం రూ.70 ధరలు మాత్రం కాస్త ఎక్కువగానే ఉన్నాయి. రైతు బజార్లలో కూరగాయల ధరలు సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు ఊరటనిస్తున్నాయి.





క్రికెట్ సందడి

టీ 20 వరల్డ్ కప్ ఫైనల్స్‌లో సౌతాఫ్రికాపై ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌ను రాజమండ్రి సుబ్రహ్మణ్య మైదానంలో స్ర్కీన్‌పై తిలకించేందుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఏర్పాట్లు చేయించారు.

బడి బస్ ఫిట్‌లెస్



32 నిబంధనలపై పాఠశాల యాజమాన్యాల నిర్లక్ష్యం

- తరగతులు మొదలై 15 రోజులు
- ఫిట్‌నెస్ కాని బస్సులు 51
- నెలన్నర రోజులైనా ఇంతే
- విద్యార్థుల భద్రతపై నిర్లిప్తత
- తల్లిదండ్రుల ఆందోళన
- పట్టించుకోని రవాణా శాఖ
- తనిఖీలకు దూరంగా అధికారులు

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

2024-25 నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై 15 రోజులు గడిచిపోయింది. తరగతులు ప్రారంభమైపోయాయి.రోడ్లపై బడి బస్సులు రయ్ రయ్‌మని విద్యార్థులతో తిరిగేస్తున్నాయి.అయితే వాటిలో ఎన్ని బస్సులు నిబంధనలను పాటిస్తున్నాయనేది మాత్రం ప్రశ్నార్థకమే. వాటి మాట అలా ఉంచితే..అసలు ఇంకా బ్రేక్ (ఫిట్‌నెస్) చేయించుకోని బస్సులు ఉన్నాయనే విషయం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థులను ఎక్కించుకొనే బస్సులకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఉండాలి. ప్రతి ఏడాదీ బస్సులకు అవసరమైన మరమ్మతులు చేయించుకొని ఈ సర్టిఫికెట్లు తీసుకోవాలి. రోడ్డు రవాణా అధికారులు నిబంధనల ప్రకారం తనిఖీ చేసి ఆ ధ్రువప త్రాన్ని జారీ చేస్తారు. అది లేకుండా రోడ్డుపైకి రావడానికి వీల్లేదు.బడులు ప్రారంభమైనా ఇంకా ఫిట్‌నెస్ ధ్రువపత్రం చేయించుకోని బస్సులు ఉన్నాయని అధికారులు గణాంకాలు చెబుతున్నాయి.ఇక మిగతా నిబంధనల మాట ప్రశ్నగాఉంది.ఒకవైపు యాజమాన్యం నిర్లక్ష్యం.. మ రోవైపు తనిఖీ శాఖలో సిబ్బంది కొరత వెరసి పిల్లల ప్రాణాలతోచెలగాటంఆడుతుండడంపై 'ఆంధ్రజ్యోతి' కథనం.

వెసులుబాటు కల్పించినా..

ప్రతి ఏడాదీ స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికేషన్ చేయించుకోవాలి.కానీ చాలా మంది అలసత్వం వహిస్తుండడంతో రవాణా శాఖ ఓ వెబ్‌సైటు రూపొందించింది. వెబ్‌సైటులో నేరుగా పాఠశాల యజమానులు బస్సుల వివరాలు, డ్రైవర్ల వివరాలను అప్‌లోడ్ చేసుకునేలా వెసులుబాటు కల్పించారు. ఏంపీఎంవీ రూల్ 185(జీ) ప్రకారం పాఠశాలల యజమాన్యాలు 32 వరకూ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. వెబ్‌సైటులో స్కూల్ వివరాలను పూర్తిగా నమోదు చేయాలి. చిరునామా,సెల్ నెంబరు, బస్సు నెంబరు, డ్రైవర్ వివరాలు, లైసెన్సు, బ్యాడ్జి, బీమా, పన్నుల పరిస్థితి, రాకపోకల సాగించే విద్యార్థుల సంఖ్య వంటి వివరాలు పొందుపర్చాలి.బస్సులో ఉండే అటెండర్ పేరు, వయస్సు తదితర వివరాలతో పాటు వారి ఫొటో లను నెట్‌లో పెట్టాలి.. అన్ని వివరాలు నమోదు చేసిన తర్వాత వచ్చే ధ్రువపత్రాన్ని ప్రింట్ తీసుకొని స్థానిక రవా ణా అధికారి వద్దకు వాహనంతో వెళితే నిబంధనల ప్రకా రంతనిఖీలు నిర్వహించి బ్రేక్ నిమిత్తం చలానా కట్టిస్తారు.

జిల్లాలో 945 బస్‌లు

స్కూల్ బస్సులో పిల్లలు ప్రయాణిస్తారు. అందువల్ల నిబంధనలన్నీ కచ్చితంగా పాటించి తీరాల్సిందే. ఆ బాధ్యత రవాణా శాఖ అధికారులపై ఉంటుంది. అయితే సిబ్బంది కొరత తదితర కారణాల వల్ల బడి బస్సుల నిబంధనలపై సరైన నిఘా లేదని తెలుస్తోంది. చాలా పాఠశాలలకు ఎక్కువ సంఖ్యలో బస్సులు ఉంటాయి. కొందరు ఒకటి రెండు బస్సులకు ఫిట్‌నెస్ తీసుకుని మిగతా వాటిని కూడా తిప్పేయడంపై తనిఖీలు నిర్వహించాలి. రెండు, మూడు నెలలకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి బస్సు, డ్రైవరు పరిస్థితి చెక్ చేస్తూ ఉంటే మానవ తప్పిదం వల్ల జరిగే ప్రమాదాలను తప్పించవచ్చు. నిబంధనలు పాటించక పోతే ఒత్తిళ్లకు లొంగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.ఇవన్నీ జరుగుతున్నాయా అనే అంశంలో సందిగ్ధం నెలకొంది. జిల్లాలో 945 స్కూల్ బస్సులు ఉన్నట్టు రవాణా శాఖ లెక్కలు చెబుతున్నాయి. అయితే స్కూల్ తెరిచి 15 రోజులు దాటినా ఇప్పటి వరకూ 894 బస్సులకు ఫిట్‌నెస్ చేశామని, 51 బస్సులకు ఇంకా చేయాల్సి ఉందని అధికా రులు సెలవిస్తున్నారు. ఈ బస్సుల్లో 15 ఏళ్ల దాటినవి ఉండొచ్చని అంటున్నారు.అయితే వాటిపై సరైన సమా చారం స్థానిక అధికారుల వద్ద లేదు. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ని మే నెల 16 నుంచి మొదలు పెట్టారు. నెలన్నర రోజులైనా ఇంకా ఫిట్‌నెస్ చేయించుకోని బస్సులు ఏమైనా ఉన్నాయా? అనే వివరాలు లేవు. దీంతో ఏ బస్సులు బ్రేక్ చేయించుకోకుండా పిల్లలను ఎక్కించుకొని తిరిగేస్తున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. పైగా బస్సులను నిబంధనల ప్రకారం పూర్తిగా తనిఖీ చేసి సర్టిఫికెట్ ఇచ్చారా? లేదా తూతూ మంత్రంగా మమ అనిపించారా అనే అనుమానాలున్నాయి. కొన్ని యాజమాన్యాలు బస్సులకు రంగులు వేసేసి పైపై మెరుగులు దిద్ది దళారుల ద్వారా 'పని' కానిచ్చేసుకుంటున్నాయనే వాదన వాటికి బలాన్ని చేకూరుస్తోంది. బడి బస్సుల డ్రైవర్లకు పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ కూడా నిర్వహించడకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

చిరుధాన్యాల ఉత్పత్తులతో రైతులకు ఆర్థిక పరిపుష్టి

ఏరువాక జిల్లా కోఆర్డినేటర్ నరసింహారావు

రాజానగరం, జూన్ 29 : రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి చిరుధాన్యాల సాగుతో రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని ఏరువాక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహారావు అన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో కలవచర్లలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం సజ్జతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిరుధాన్యాల అంతర్జాతీయ సంవత్సరంగా 2013ను ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో చిరుధాన్యాల సాగు చేపట్టబడిందన్నారు. చిరుధాన్యాలతో జంతికలు, టిఫిన్లు, పాయసం, స్వీట్లు తయారు చేయవచ్చన్నారు. కెవికె హెడ్ వీఎస్‌జీఆర్ నాయుడు మాట్లాడుతూ గతేడాది 1500 హెక్టార్లలో చిరుధాన్యాల ఉత్పత్తి చేశారని, మార్కెటింగ్ అవకాశం ఉందన్నారు. ఉండి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డెబోరా మెస్సీయానా మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల ఆరోగ్యం కలుగుతుందని, ప్రొటీన్లు, పీచు పదార్థం, విటమిన్లు, పుష్కలంగా ఉంటాయని,వాటితో రకరకాల ఉత్పత్తులు చేయవచ్చన్నారు. చిరు ధాన్యాల వల్ల తయారయ్యే ఉత్పత్తులకు సూపర్ మార్కెట్లలో మంచి గిరాకీ ఉందని ఆత్మ పీడీ జ్యోతిర్మయి అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డీఆర్పీ ఏడీఏ జయరామలక్ష్మి, ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలుపి.అమ్మాజీ,ఎస్.హైమజ్యోతి, అభ్యుదయ రైతులు ప్రసాదరెడ్డి,వెంకటేశ్వరరావు, వీరభద్రరావు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ భరత్ ప్రచార వాహనం దహనం

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): మాజీ ఎంపీ భరత్‌రామ్ ప్రచార వాహనం దహనమైంది. దీనిపై రకరకాల వదంతులు వినిపిస్తు న్నాయి.సోషల్ మీడియా వేదికగా వైసీపీ నాయకులు పల కామెంట్లు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి వేళ వాహన దహనమైనట్టు చెబుతున్నారు. ఆ ప్రదేశాన్ని పోలీస్ క్లూస్ టీం క్షుణ్ణంగా పరిశీలించింది. అయితే ఎటువంటి ఆనవాళ్లు లభించలేదని సమాచారం. ఫిర్యాదు అందితే కేసు నమోదు చేస్తామని పోలీసులు చెబుతున్నారు.ఈ సంఘటనపై పోలీసులకు శనివారం రాత్రి వరకూ ఎలాంటి ఫిర్యాదూ అందలేదు. వాహనం దహనం కావడంపై మాజీ ఎంపీ భరత్‌రామ్, మరికొందరు వైసీపీ నాయకులు నిరసన తెలిపారు.తన కార్యాలయంలో భరత్‌రామ్ యథావిధిగా సీఎం చంద్రబాబుపై సవాళ్లు విసిరారు.పోలవరంపై డిబేట్‌కి తాను సిద్ధమ న్నారు.

తూర్పుగోదావరి

4న వాహనాలకు వేలం

కొవ్వూరు, జూన్ 29 : కొవ్వూరు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో నాటుసారాయి కేసులలో పట్టుబడిన 3 వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నట్టు కొవ్వూరు ఎస్ఈబీ సీఐ జి.శ్రీనివాసరావు తెలిపారు. జూలై 4న ఉదయం 10 గంటలకు కొవ్వూరు ఎస్ఈబీ స్టేషన్ ఎదుట వేలంపాట నిర్వహిస్తామన్నారు. పాటలో పాల్గొనే అభ్యర్థులు ఆధార్ జిరాక్స్ ధరావత్తు సొమ్ము రూ.5000లు చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. వేలంపాటలో వాహనం దక్కించుకున్న అభ్యర్థులు 18 శాతం జీఎస్టీ సొమ్మును ప్రభుత్వ జీఎస్టీ నంబరుకు జమ చేయాలన్నారు. వివరాలకు 9440902430లో సంప్రదించాలన్నారు.


కేసులు పరిష్కరిస్తున్న కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు

జాతీయ లోక్ అదాలత్‌లో
129 కేసులు పరిష్కారం

కొవ్వూరు, జూన్ 29: జాతీయ లోక్ అదాలత్‌లో 129 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లు కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం కొవ్వూరు కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వలన కక్షిదారుల సమయం డబ్బు ఆదా అవుతాయన్నారు. శనివారం ముగ్గురు సిట్టింగ్ జడ్జిలతో 3 బెంచ్‌లను ఏర్పాటుచేసి రాజీ పడదగిన 129 కేసులను పరిష్కరించారన్నారు. మొదటి బెంచ్‌కు 9వ అదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, 2వ బెంచ్‌కు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.బాలాత్రిపుర సుందరీదేవి, 3వ బెంచ్‌కు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణలు నిర్వహించగా న్యాయవాదులు ఎంఎస్ఎస్ చక్రపాణి, పి. సుబ్బారావు, తార కుమారిలు సహకరించారన్నారు. ఈ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు 87, సివిల్ కేసులు 33, ప్రిలిటికేషన్ కేసులు 9 పరిష్కరించా మన్నారు. ఈ సమావేశంలో 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.బాలాత్రిపుర సుందరీదేవి, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

గోష్పాదక్షేత్రంలో గోవిందుడి బ్రహ్మోత్సవాలు


సుందర గోవిందుడి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పండితులు

కొవ్వూరు, జూన్ 29 : కొవ్వూరు గోష్పాదక్షేత్రంలోని సుందర గోవిందుని ఆలయంలో వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు, సహస్ర కుంభాభిషేక మహోత్సవాలు నాల్గవరోజు వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నుంచి గణపతిపూజ, గోపూజ, మండప పునఃపూజ, స్వామివారి దివ్యలీలా కళ్యాణ మహోత్సవం, తులసీపత్రి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుంచి 8 గంటల వరకు సహస్ర ఘట కుంభస్థాపన, అర్చన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. పట్టణ, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బూరుగుపల్లి


టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిని అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే శేషారావు తదితరులు

నిడదవోలు, జూన్ 29 : నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు శనివారం అమరావతిలో టీడీపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందించి అభి నందించారు. ఆయన వెంట పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొమ్మిన వెంకటేశ్వరరావు, భూపతిరాజు రవివర్మ, తదితరులు ఉన్నారు.

జాతీయ గణాంక దినోత్సవం


నోబిస్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

తాళ్ళపూడి, జూన్ 29 : తాళ్ళపూడి తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ గణాంక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ ప్రశాంత చంద్ర మహాలనోబిస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాలనోబిస్ కలకత్తాలో 1893 జూన్ 29న జన్మించారని భౌతికశాస్త్రంలో శిక్షణ పొంది అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణచేసి గణాంక శాస్త్రంలో ఆశక్తి కారణంగా ఆ రంగంలో నైపుణ్యం సాధించారన్నారు. డీటీ భారతి, జేఏ దీపక్, సర్వేయర్ వీరాస్వామి, సహాయ సర్వేయర్లు ప్రసాద్, ప్రియ, ఇందు, అంబిక, వీఆర్ఏలు శ్రీలక్ష్మి, భాగ్యలక్ష్మి, వెంకటరత్నం, నాగరాజు పాల్గొన్నారు.

అక్రమ కేసుల నుంచి విముక్తి


కేసు కొట్టి వేయడంతో విజయ సంకేతనం చూపిస్తున్న టీడీపీ నేతలు

నల్లజర్ల, జూన్ 29 : అప్పటి వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నేతలు చోడవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మద్దిపాటి సుబ్బారావు, చిక్కం అన్నవరం, ఉప్పు నరేష్ ,కోటిచుక్కల బాపన్న, నుంకర శ్రీనులపై పంచాయతీ ఆస్తులు ధ్వంసం చేశారని అక్రమ కేసులు పెట్టారు. రెండు సంవత్సరాల నుంచి కోర్టుల చుట్టూ తిరిగారు. శనివారం వైసీపీ నాయకులు పెట్టిన కేసును తాడేపల్లిగూడెం కోర్టులు కొట్టి వేశారు. దీంతో టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీరామ సొసైటీ అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జిగా
సుబ్బారావు నియామకం

కొవ్వూరు, జూన్ 29 : కొవ్వూరు శ్రీరామా సొసైటీ అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జిగా సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కె.సుబ్బారావును నియమించినట్లు కొవ్వూరు డివిజనల్ సహకార అధికారి వి.కృష్ణకాంత్ తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత వైసీపీ ప్రభుత్వంలో నియమించిన నామినేటెడ్ పదవులను రద్దుచేయడంతో సొసైటీల త్రిసభ్య కమిటీ సభ్యులు తమ పదవులకు రాజీనామాలు చేశారు. దీంతో ప్రభుత్వం 6 నెలల కాలానికి డివిజనల్ సహకార అధికారి కార్యాలయ సిబ్బందితో డిసెంబర్ 20వ తేదీ వరకు సొసైటీలకు అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జిలను నియమిస్తూ జీవో విడుదల చేసింది. కొవ్వూరు మండలంలో కొవ్వూరు శ్రీరామా పీఏసీఎస్‌కు, దొమ్మేరు సొసైటీలకు సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కె. సుబ్బారావును, మద్దూరు, ఆరికిరేవుల, కాపవరం సొసైటీలకు సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం. దుర్గాకుమారి, పశివేదల సొసైటీకి అసిస్టెంట్ రిజిష్ట్రార్ కె.నాగేశ్వరరావు నియమితులయ్యారు. చాగల్లు మండలంలో ఊనగట్ల సొసైటీకి సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.బి.రాణి, మార్కొండపాడు సొసైటీకి సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ కె.ఉషారాణి, కలవలపల్లి, చిక్కాల సొసైటీలకు సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎమ్.దుర్గాకుమారి, తాళ్లపూడి మండలంలో తాడిపూడి, రాగోలపల్లి సొసైటీలకు అసిస్టెంట్ రిజిష్ట్రార్ కె.మహాలక్ష్మీ, అన్నదేవరపేట సొసైటీకి అసిస్టెంట్ రిజిష్ట్రార్ కె. నాగేశ్వరరావు, మలకపల్లి సొసైటీకి సబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి కె.సుబ్బారావు నియమితులయ్యారని కృష్ణకాంత్ తెలిపారు.

పింఛన్ల పంపిణీలో కార్యకర్తలు వలంటీర్లుగా పనిచేయాలి

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి జవహర్
- జూలై నుంచి ఇంటి వద్దకే పింఛన్లు

కొవ్వూరు, జూన్ 29 : అవ్వాతాతల పింఛను పంపిణీలో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు వలంటీర్లుగా పనిచేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలో జవహర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జూలైనెల వృద్ధులు, వితంతువులకు పింఛను రూ.7వేలు, దివ్యాంగులకు రూ. 6వేలు అందజేస్తున్నారన్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు పెంచిన పింఛను (ఒక్కొక్క నెలకు రూ.1000లు చొప్పన) మూడునెలలకు 3వేలు, జూలై నెల పింఛను రూ.4వేలు కలిపి మొత్తం రూ. 7వేలు అందజేస్తారన్నారు. సచివాలయ కార్యదర్శులు ఇంటింటికీ వచ్చి పింఛను అందజేస్తారన్నారు. పింఛను పంపిణీలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డుస్థాయి పార్టీ అధ్యక్షుడు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలన్నారు.



18గ్రామ పంచాయతీల పరిధిలో 9238మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. గతంలో రూ.2కోట్ల 80లక్షలు పింఛన్‌సొమ్ము పంపిణీ చేయాల్సి ఉండగా నూతన ప్రభుత్వం పెంచిన పింఛన్ సొమ్ము ఈనెల 1వ తేదీన రూ.6కోట్ల 30లక్షలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఈ పింఛన్ల పంపిణీ కోసం మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో కలిపి 132మంది సచివాలయ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. పింఛన్ల పంపిణీ పర్యవేక్షణ నిమిత్తం రెండు పంచాయతీలకు ఒక సూపర్‌వైజర్ చొప్పన 9మంది మండల స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించామని అ న్నారు. మొదటిరోజు 5గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రా రంభించి నూరుశాతం పింఛన్ల పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. వారిలో వృద్ధాప్యం 5099, వితంతువులు 2263, వికలాంగులు 952, అభయ హస్తం 199, ఒంటరి మహిళలు 464, మత్స్య కారులు 15, కల్లుగీత కార్మికులు 54, చేనేత 2, డప్పు కళాకారులు 43, ఇతరు లు 190మంది కలిపి 9238మందికి పింఛన్లు పంపిణీ చేయ్యల్సి ఉందన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజయ్యే సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, మండలస్థాయి అధికారులు, సచివాలయి సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్ళపూడి: జూలై నుంచి సచివాలయం సిబ్బంది పింఛన్లు ఇంటి వద్దకే అందజేయ నున్నట్లు మండల ప్రత్యేధికారి రాంబాబు తెలిపారు. తాళ్ళపూడి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ పింఛన్ల డబ్బులు సచివాలయ అధికారులు ఇంటి వద్దకే అందిస్తార న్నారు. వర్షాలు కారణంగా జూలై 4 వరకూ స్పెషల్ శానిటేషన్ జరుగుతుందన్నారు. తాగునీటి పైపులు ఎక్కడైనా లీకేజీలు ఉన్నట్లయితే వెంటనే మరమ్మ తులు చేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రాంబాబు

ఐసీడీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య సిబ్బ ందిని అప్రమత్తం చేసి మండలంలో ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు కలుగకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో టీవీవీ రమణ, పం చాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవరపలి: దేవరపల్లి మండలంలో జూలై 1వ తేదీ ఉదయం 5గంటల నుంచి ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి వెళ్లి గ్రామ సచివాలయ ఉద్యోగులు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు.

'తొలి రోజే మొత్తం పింఛన్లు పంపిణీ చేయాలి'


గోపాలపురం సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రమేష్

గోపాలపురం: నూతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి రోజే 5గంటల నుంచి ప్రారంభించి నూరుశాతం పంపిణీ చేయాలని ఎంపీడీవో రమేష్ సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులతో శనివారం ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ విధానంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మా ట్లాడుతూ మండలంలోని

చాగల్లులో 9503 మంది లబ్ధిదారులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బుజ్జి

చాగల్లు: ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ ఒకటవ తేదీన ఉదయం ఐదు గంటల నుంచి ప్రారంభమయ్యే విధంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో ఎన్.బుజ్జి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో 9503 మంది లబ్ధిదారులకు రూ.ఆరు కోట్ల ముప్పై లక్షల యాభై ఏడు వేల రూపాయలు పంపిణీకి 165 మంది సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికీ పంపిణీ చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

ముసుళ్లకుంట త్రీఎఫ్ ఆయిల్ ఫామ్ దేశంలోనే అగ్రగామి

- అరుణాచల్‌ప్రదేశ్ మంత్రి గాబ్రియేల్ డి వాంగ్సు

నల్లజర్ల, జూన్ 29 : ముసుళ్లకుంటలో త్రీఎఫ్ ఆయిల్ ఫామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయిల్ ఫామ్ నర్సరీ దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అరుణాచల్‌ప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి గాబ్రియేల్ డి వాంగ్సు అన్నారు. శనివారం అరుణాచల్ ప్రదేశ్ వ్యవసాయ శాఖమంత్రి గాబ్రియేల్ డి వాంగ్సు, పశుసంవర్థకశాఖ కార్యదర్శి శ్రీహగే తారి, వ్యవసాయశాఖ మంత్రి ఓఎస్‌డీ సారంగ్ జ్యోతి గోస్వామి బృందం నల్లజర్ల మండలంలోని ఆయిల్‌పాం నర్సరీ, అయ్యవరంలోని ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ, అనంతపల్లిలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గాబ్రియేల్ మాట్లాడుతూ వ్యవసాయాధారిత దేశంగా ఆయిల్‌పామ్ రంగంతోపాటు అన్నిరకాల పంటలు పండించడంతో భారతదేశం ముందడుకు వేస్తుందన్నారు. నల్లజర్ల మండలం ముసుళ్ళకుంట ఆయిల్ ఫామ్ నర్సరీ నుంచి అనేక రాష్ట్రాలకు ఆయిల్ పామ్ మొక్కలు ఎగుమతి కావడం ఆనందదాయకమన్నారు. సారవంతమైన భూమిలో ఎదిగిన మొక్క దేశంలో అన్ని రాష్ట్రాల్లో దిగుబడి రాణిస్తుందన్నారు. ఆయిల్‌పామ్ సాగులో మన రైతు సోదరుల జీవితాలు మెరుగుపడ్డాయన్నారు. స్థిరమైన ఆదాయంవల్ల రైతులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉన్నారన్నారు. అనంతరం అనంతపల్లిలో మాజీ ఎంపీ పీ జమ్ముల సతీష్ చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆశుతోష్ మిశ్రా, డీహెచ్‌వో దుర్గేష్, జేడీఏ మాధవరావు, త్రీఎఫ్ సీఈవో ఆషిష్ గోయెంకా, అగ్రిహెచ్ కిలారి శ్రీనివాసరావు, జోనల్ హెడ్ రిమ్మలపూడి సూర్యరావు, తహసీల్దార్ కృష్ణరావు, నల్లజర్ల ఉద్యాన అధికారిణి బబిత, ఏవో కమల్‌రాజ్, సర్పంచ్ నందమూరి శారదాదేవి పాల్గొన్నారు.


ముసుళ్లకుంటలో ఆయిల్ ఫామ్ నర్సరీని పరిశీలిస్తున్న అరుణాచల్‌ప్రదేశ్ వ్యవసాయశాఖ మంత్రి గాబ్రియేల్ డి వాంగ్సు బృందం

వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా చూడాలి

- మునిసిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి

కొవ్వూరు, జూన్ 29: వర్షాకాలంలో అంటువ్యాధులబారిన పడకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి అన్నా రు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో సచివాలయ కార్యదర్శులు, పారిశుద్య మేస్త్రీలతో వర్షాకాలం అంటువ్యాధులు ప్రబలకుండా పట్టణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. చైర్‌పర్సన్ రత్నకుమారి మాట్లాడు తూ వర్షాకాలంలో పట్టణంలోని 23 వార్డులలో ఎక్కడా పారిశధ్య సమస్యలు తలెత్త కుండా ముంద స్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. మురుగునీటి డ్రైనేజీలలో నీరు నిల్వ ఉండకుండా శుభ్రపర్చాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణకు వచ్చే కార్మికులకు రోజువారి చెత్తను డస్ట్‌బిన్‌లో వేసి సహకరించాలన్నారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుం డా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ శానిటరి సెక్రటరీలు, పారిశుధ్య మేస్త్రీలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

చాగల్లు, జూన్ 29: సీజనల్ వ్యాధులు పట్ల అధికారులు, ఆరోగ్య సిబ్బంది, గ్రామం అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎన్.బుజ్జి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో డయేరియా, సీజనల్ వ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. క్లోరినేషన్ చేసిన నీరునే తాగునీరుగా సరఫరా చేయాలని సూచించారు. పారిశుద్య నిర్వహణపై తగిన శ్రద్ధ తీసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీరు తాగాలని అన్నారు. జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి తగిన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, మెడికల్ ఆఫీసర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాటి విజయోత్సవ ర్యాలీ


విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, యువకులు

గోపాలపురం, జూన్ 29: అణగారిన వర్గాల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. మండలం లోని గంగోలు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగోలు, రాంపాలెం, హుకుంపేట గ్రామా ల్లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వెం కట్రాజు గెలుపు సందర్భంగా రామ్‌పాలెంలోని వినాయక ఆలయం వద్ద వెయ్యికొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం పురవీధుల్లో కార్యకర్తలతో కలిసి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు ఎమ్మెల్యే మద్దిపాటికి హారతులిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ ఎన్ని కల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా మొదటి హామీని నిలబెట్టుకున్నారని అన్నారు. అందులో భాగంగా పెంచిన పింఛన్ సొమ్ము పంపిణీకి 3రోజుల ముందే మండల కేంద్రానికి పంపించారని అన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్చర్జ్ సువర్ణరాజు మండల అధ్యక్షుడు రొంగలి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు దొరబాబు, ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్ నాయకులు రాజాబాబు, సర్పంచ్ గంగారాణి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కాకర్ల రామతులసి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దుర్గేష్ చొరవతో
ప్రభుత్వాసుపత్రికి విద్యుత్ పునరుద్ధరణ


నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ లేక ఇబ్బందులు పడుతున్న రోగులు

నిడదవోలు, జూన్ 29: నిడదవోలు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం విద్యుత్ సరఫరా అంతరాయం తలెత్తింది. సుమారు 2 గంటల పాటు విద్యుత్ లేక రోగులు అవస్థలు పడుతున్న సమాచారాన్ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి తక్షణం విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతోపాటు మరోప్రక్క ఆసుపత్రిలో ఉన్న జనరేటర్ మరమ్మతులు తక్షణం చేపట్టాలని ఆసుపత్రి సూపరింటెండెంటును ఆదేశించారు. మంత్రి చొరవతో విద్యుత్ రావడంతో రోగులు మంత్రి దుర్గేష్‌కు అభినందనలు తెలిపారు.

జనసైనికుడి ఇంటికి వెలుగు నింపిన మద్దిపాటి


నల్లజర్లలో మద్దిపాటి కలిసిన తెలికిచర్ల జనసేన కార్యకర్తలు

నల్లజర్ల, జూన్ 29 : నల్లజర్ల మండలం తెలికిచర్ల గ్రామానికి చెందిన మేక రామకృష్ణ నాలుగు సంవత్సరాల నుంచి జనసేన పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. తాను నూతన గృహం నిర్మించుకోవడంతో వైసీపీ నాయకులు కక్షగట్టి ఇంటి ప్లాన్ అప్రూవల్ లేదని ఇప్పటివరకు కరెంట్, నీటి సదుపాయం కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఎన్నికల సమయంలో ఈ విషయం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న మద్దిపాటి వెంకట్రాజుకు తెలియజేయడంతో ఎన్నికల అనంతరం న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల అనంతరం జనసేన నాయకులు రుద్ర శ్రీను మరోసారి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు విషయం గుర్తు చేయడంతో వెను వెంటనే పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావుకు ఫోన్‌చేసి వెంటనే పంచాయతీ కుళాయి, కరెంట్ సర్వీస్‌కు అనుమతి ఇవ్వాలని ఆదేశించడంతో శనివారం అన్ని పనులు పూర్తయ్యాయి. శనివారం తెలికిచర్ల జనసైనికులు, టీడీపీ నాయకుడు తాతిన సత్యనారాయణ, నల్లజర్ల టీడీపీ పార్టీ కార్యాలయానికి వచ్చి మద్దిపాటికి కృతజ్ఞతలు తెలిపారు.

లోపాలు సరిచేసుకుని ముందుకు సాగుదాం

చాగల్లు, జూన్ 29 సాధారణ ఎన్నికలలో ఓటమికి గల కారణాలు విశ్లేషించుకుని ముందుకు సాగుదామని వైసీపీ నాయకుడు గూడూరి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక శ్రీకాకతీయ కళ్యాణమండపంలో వైసీపీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థాగత లోపాలను సరిచేసుకుని కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే తలారి వెంకటరావు మాట్లాడుతూ ఓటమికి కుంగిపోకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బకాయిలు చెల్లించాలని
సీఎంని కోరిన శేషారావు


సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శేషారావు

ఉండ్రాజవరం, జూన్ 29: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను శనివారం నిడదవోలు మాజీ ఎమ్మెల్యే, నియోజవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావు మర్యాదపూర్వకంగా మంగళగిరి టీడీపీ పార్టీ కార్యాలయంలో కలిశారు. శేషారావు రైతులకు ధాన్యం బకాయిలు ఇవ్వాలని, రైతుల సమస్యలు వివరించారు. ఈ మేరకు త్వరలో చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చి నట్లు బూరుగుపల్లి శేషారావు తెలిపారు. అనంతరం రాష్ట్ర టీడీపీ నూతన అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట నియోజకవర్గ టీడీపీ నాయకులు ఉన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన
సిబ్బందికి ఎస్పీ సత్కారం


ఎస్పీతో సత్కారం పొందిన పోలీసులు

రాజమహేంద్రవరం, జూన్ 29(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ జగదీశ్ ఘనంగా సత్కరించారు. అడిషనల్ ఎస్పీ(క్రైమ్స్) టి.సర్కార్,ఇనస్పెక్టర్(పీసీఆర్) సీహెచ్ సూర్య భాస్కరరావు, ఎస్సై(ఎస్‌బీ) ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్సై(ట్రాఫిక్) కె.జయ ప్రసాద్, ఏఆర్ఎస్సై ఎస్.వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ వీ.కృష్ణ ఉద్యోగ విరమణ పొందారు. అడిషనల్ ఎస్పీ పి.అనిల్ కుమార్, ఎస్‌బీ డీఎస్పీ డి.ప్రభాకర్, డీఎస్పీ సౌత్‌జోన్ అంబికా ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్.రఘురాం, ఉపాధ్యక్షుడు జె.సాయి మహేశ్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకరణాల వినియోగంలో
జాగ్రత్తలు పాటించాలి

- ఉప విద్యుత్ తనిఖీ అధికారి సౌజన్య


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఉప విద్యుత్ తనిఖీ అధికారి సౌజన్య

బిక్కవోలు, జూన్ 29: విద్యుత్ ఉపకరణాల వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలు నివారించగలమని రాజమహేంద్రవరం ఉప విద్యుత్ తనిఖీ అధికారి బి.సౌజన్య సూచించారు. బలభద్రపురం గ్రాసిం ఇండస్ట్రీస్‌లో శనివారం ఆమె పారిశ్రామిక విద్యుత్ ప్రమాణాల అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 26 నుంచి జూలై 2వరకూ విద్యుత్ భద్రతను స్వీకరించి జీవితాలను రక్షించండి అనే నినాదంతో జాతీయ విద్యుత్ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పరిశ్రమల్లో వివిధ సందర్భాలలో సంభవించే పలు ప్రమాదాలు వివరిస్తూ అవి జరుగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కార్మికులకు వివరించారు. ఈఅవగాహనా సదస్సులను పరిశ్రమలు, పాఠశాలలు, ఆసుపత్రులు, సినిమాహాళ్లు, షాపింగ్ మాల్స్‌లలో నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రాసిం సిబ్బంది పాల్గొన్నారు.

పలు పథకాల పేరు మార్పుపై హర్షం

ఉండ్రాజవరం, జూన్ 29: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీపై సంతకం చేయడం పట్ల రాష్ట్ర బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చంద్రరావు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల ముందు కేవలం 6,100 పోస్టులతో దగా డీఎస్సీ విడుదల చేసిందని తెలిపారు. విదేశీ విద్యాపథకానికి మహనీయుడు డాక్టర్ అంబేడ్కర్ పేరును తొలగించి జగన్ ప్రభుత్వం దళితులను మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ విద్యకు తిరిగి అంబేడ్కర్ పేరు పెట్టడం అభినందనీయమని చంద్రరావు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా భర్తీ చేయని ఎస్సీఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయాలని చంద్రరావు ప్రభుత్వాన్ని కోరారు.